# వాస్తవ తెలంగాణ
VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

RNI NO:TELTEL/2022/81794

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ సంపుటి : 13 సంచిక : 139 బుధవారం, సెప్టెంబర్ 17 2025, పేజీలు - 8 వెల : 3/-







# మోదీ పుట్టినరోజున బిహార్‌లో చలో జీతే హై చిత్ర ప్రదర్శన



**పాట్నా:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈనెల 17న తన 75వ పుట్టినరోజు జరుపుకోనున్నారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ ప్రత్యేకంగా సేవా పక్వాడ పేరుతో దేశవ్యాప్తంగా 17వ తేదీ నుంచి అక్టోబర్ 2 వరకూ సేవాకార్యక్రమాలు నిర్వహించనుంది. బిహార్ బీజేపీ యూనిట్ మోదీ పుట్టినరోజును మరింత ప్రత్యేకంగా జరుపుకోనుంది. ప్రధానమంత్రి బాల్యం నేపథ్యంలో రూపొందిన 'చలో జీతే హై' చిత్రాన్ని రాష్ట్రంలోని 243 అసెంబ్లీ నియోజవర్గాల్లో బుధవారంనాడు ప్రదర్శించనుంది. దీనితో పాటు రెండువారాల సేవాపక్వాడ కార్యక్రమంలో భాగంగా రక్తదాన శిబిరాలు, క్లీన్లీనెస్ డ్రైవ్, పీఎం మోదీ సాధించిన విజయాలపై ఎగ్జిబిషన్, చర్చాగోష్టులు నిర్వహించనుంది.ఎల్ఈడీలతో 243 వాహనాలు రెడీప్రధాని మోదీ బాల్యం నేపథ్యంలో రూపొందిన 'చలో జీతా హై' చిత్రాన్ని ప్రధాని పుట్టినరోజు సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రదర్శించనున్నట్టు కేంద్ర మంత్రి నిత్యానంద రాయ్ తెలిపారు. ఇందుకోసం ఎల్ఈడీలు అమర్చిన 243 వాహనాలను సిద్ధం చేశామని చెప్పారు. 'ఇది కేవలం సినిమా కాదు, ప్రధాని బాల్యానికి చెందిన వాస్తవచిత్రం. పేదరికాన్ని ఆయన చూశారు. తన తల్లి వేరేవాళ్ల ఇళ్లలో పాత్రలు తోమడం, ఎంతో కష్టపడటం చూశారు. పేద ప్రజల బాధలేమిటో ఆయనకు బాగా తెలుసు' అని నిత్యానంద రాయ్ చెప్పారు.హిందీలో రూపొందించిన 'చలో జీతే హై' షార్ట్ ఫిల్మ్‌కు మంగేష్ హడవాలే దర్శకత్వం వహించారు. మహావీర్ జైన్, భూషణ్ కుమార్ నిర్మించారు. ఈ చిత్రం 2018 జూలై 11న విడుదలైంది. బెస్ట్ నాన్ ఫీచర్ ఫిల్మ్ కేటగిరిలో జాతీయ అవార్డును కూడా గెలుచుకుంది.

# రెవెన్యూలో టెక్నాలజీ సమగ్రంగా అమలు చేయండి



**అమరావతి,సెప్టెంబరు16:** రెవెన్యూలో టెక్నాలజీ ఇంటిగ్రేషన్ త్వరితగతిన పూర్తి చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. (మంగళవారం) ఏపీ సచివాలయంలో రెవెన్యూ, భూములు, ఆదాయార్జన శాఖలపై కలెక్టర్ల సదస్సు జరిగింది. ఈ సదస్సులో అధికారులకు సీఎం చంద్రబాబు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. సింహాచల భూముల పంచ గ్రామాల సమస్యను తక్షణం పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పీజీఆర్ఎస్‌లో వచ్చిన ఫిర్యాదులు పెద్దమొత్తంలో పరిష్కారం అవుతాయని తెలిపారు పోలీసు, రెవెన్యూ విభాగానికి వచ్చిన ఫిర్యాదులో 70 శాతం మేర ఉన్నాయని గుర్తుచేశారు. ఆర్ఓఆర్‌కు సంబంధించిన ఫిర్యాదులే ఎక్కువగా ఉన్నాయని వివరించారు. గత పాలకుల తప్పులతో ఈ స్థాయిలో ఏపీలో రెవెన్యూ, భూ వివాదాల ఫిర్యాదులు వచ్చాయని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు.జీఎస్టీ 2.0 సంస్కరణలతో రాష్ట్ర ప్రజలకు రూ.8 వేల కోట్ల మేర ప్రయోజనం ప్రతీ ఏడాది కలుగుతుందని పేర్కొన్నారు. పన్నుల తగ్గింపుపై ఈ నెల 19వ తేదీన నోటిఫికేషన్లను జారీ చేసేలా కార్యాచరణ రూపొందించామని తెలిపారు. గ్రామస్థాయి వరకూ ఏ వస్తువుకు ఎంత పన్ను తగ్గిందన్న అంశాలను ప్రజలకు తెలిసేలా ఓ ప్రకటన జారీ చేస్తామని వివరించారు. జీవిత భీమా, ఆరోగ్య భీమాపై ఇప్పుడు జీఎస్టీ లేదని స్పష్టం చేశారు. యూనివర్సల్ హెల్త్ కార్డుపై ఏ మేరకు ప్రయోజనం కలుగుతుందో అంచనా వేయాలని సూచించారు సీఎం చంద్రబాబు.జీఎస్టీ పన్నుల తగ్గింపు ప్రయోజనాలపై నెల రోజుల పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. సెప్టెంబరు 22వ తేదీ నుంచి అక్టోబరు 22వ తేదీ వరకూ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొనేలా కార్యాచరణ రూపొందిస్తామని వెల్లడించారు. జిల్లాల నుంచి జీఎస్టీ, పన్ను ఆదాయాలు ఎలా ఉన్నాయన్న విషయంపై కూడా పర్యవేక్షణ చేయాలని సూచించారు. మైనింగ్ ఆదాయంలో ఏ జిల్లాలు వెనుకంజలో ఉన్నాయో అంచనా వేస్తామని చెప్పుకొచ్చారు. జిల్లాల వారీగా మైనింగ్ ఆదాయం పెరగాలని మార్గనిర్దేశం చేశారు. ఉచిత ఇసుక విధానంలో ప్రజల్లో సంతృప్తి స్థాయి రావాలని పేర్కొన్నారు. రూ.1000 కోట్ల ప్రభుత్వం కోల్పోయి ప్రజలకు ఉచిత ఇసుక అందిస్తోందని వెల్లడించారు. ఇలాంటి అంశాల్లో సంతృప్తి చెందేలా అధికారుల పనితీరు ఉండాలని దిశానిర్దేశం చేశారు సీఎం చంద్రబాబు.

# తెలంగాణ రైతు సంక్షేమం దేశం మొత్తానికి ఆదర్శం



**ఢిల్లీ,సెప్టెంబరు16:** రైతులందరికీ ఉపయోగ పడే విధంగా స్కీములన్నిటిని ఒకే గొడుగు కిందకు కేంద్ర ప్రభుత్వం తీసుకు రావాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావుసూచి ంచారు. దేశ రైతాంగానికి ఉపయోగపడే పాలసీలను రూపొందించే కార్యక్రమం ఏర్పాటు చేసినంద ుకు కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ని ఈ సందర్భంగా అభినందిస్తున్నానని పేర్కొన్నారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.మంగళవారం) నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ అగ్రికల్చర్ రబీ క్యాంపెయిన్ – 2025ను కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఆధ్వర్యంలో పలు రాష్ట్రాల వ్యవసాయ శాఖ మంత్రులు, కార్యదర్శులు, వ్యవసాయ శాఖ నిపుణులతో నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. రైతును ఏ రకంగా కాపాడాలి, రైతు ఆదాయాన్ని ఏ రకంగా పెంచాలి, భవిష్యత్తులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఈ సమావేశంలో చర్చించారు.పామాయిల్ సాగులో తెలంగాణ ముందంజఈ సమావేశంలో కొన్ని అంశాలపై ప్రస్తావించడం జరిగిందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. 1960లో చేసిన విత్తన చట్టం ఇప్పటికీ కొనసాగుతోందని చెప్పుకొచ్చారు. ఇప్పటివరకు ఈ అంశాన్ని ఎందుకు పున: పరిశీలించలేదని ప్రశ్నించారు. దానివల్ల విత్తన కంపెనీలు దగా, మోసం చేసిన రైతులు నష్టపోయిన ఏ మాత్రం వెసులుబాటు లేదని తెలిపారు. రానున్న పార్లమెంట్ సమావేశాల్లో నూతన విత్తన చట్టాన్ని, భారత రైతాంగానికి శ్రేయస్సు చేకూర్చే విధంగా అంగీకరించాలని సూచించారు. భారతదేశం లోనే ఎక్కువ ఎకరాల్లో పామాయిల్ సాగుచేసే రాష్ట్రంగా తెలంగాణ ముందంజలో ఉందని ఉద్ఘాటించారు. పామాయిల్‌పై విధించిన ఇంపోర్ట్ ట్యాక్స్‌ను పెంచి భారత రైతులకు ఆయిల్ ఫామ్ వ్యవసాయానికి ఉపయోగపడే విధంగా చేయాలని ఆకాంక్షి ంచారు. వ్యవసాయానికి సంబంధించి కేంద్రం లో అనేక స్కీంలు అమల్లో ఉన్నాయని పేర్కొన్నా రు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. ఫెర్టిలైజర్స్‌ను రేషనలైజ్ చేయాలి.తెలంగాణలో చేపట్టిన రైతు భరోసా, రైతు బీమా, రుణమాఫీ, 24 గంటల సంక్షేమ కార్యక్రమాలు మన రాష్ట్రంలో దేశవ్యాప్తంగా అమలు చేయాలని సూచి ంచారు. ఫెర్టిలైజర్స్‌ను రేషనలైజ్ చేయకపో వడంతో భూసారం పడిపోతుందని తెలిపారు. ఫలితంగా యూరియాను సరిగా సరఫరా చేయలేకపోతున్నారని అన్నారు. ఇందువల్ల రైతన్నకి యూరియా కొరత వచ్చిందని చెప్పుకొ చ్చారు. విదేశాల నుంచి యూరియా దిగుమతు లపై కేంద్రప్రభుత్వం ఆధారపడిందని వెల్లడిం చారు. ఇక్కడ ఉన్న ఫ్యాక్టరీలు సైతం పనిచేయ లేకపోయాయని అన్నారు. సరైన సమయంలో యూరియా సరఫరా చేయకపోవడంతో దిగుబడి తగ్గుతుందనే అపోహాతో అన్నదాతలు ఇబ్బంది పడుతున్నా రని తెలిపారు. ఫెర్టిలైజర్స్‌ను రేషనలైజ్ చేసి రేట్లు తగ్గించాలని సూచించారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.

# బతుకమ్మ షార్ట్ ఫిల్మ్ పోటీలకు దరఖాస్తుల ఆహ్వానం





**హైదరాబాద్, సెప్టెంబరు16:** తెలంగాణలో బతుకమ్మ పండుగ ను ఎంతో ఘనంగా నిర్వహించుకుంటారు. బతుకమ్మకు సంబంధించిన పాటలను పాడుకుంటూ మహిళలు సందడిగా చేసుకుంటారు. బతుకమ్మ పండుగ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం ) మరో కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ లోని యువ సృజనశీలురకు పట్టం కట్టేందుకు తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్ పేరిట షార్ట్ ఫిలిమ్స్ పోటీలు నిర్వహిస్తోంది. మూడు నిమిషాలు, ఐదు నిమిషాల్లోపు నిడివి కలిగిన రెండు కేటగిరీల్లో షార్ట్ ఫిలిమ్స్‌కు పంపించ లని ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు సూచించ ారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి , సంక్షేమం(మహిళలకు ఉచిత బస్సు, మహాలక్ష్మి, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ తదితరాలు), తెలంగాణ చరిత్ర, సంస్కృతి, పండుగలు, కళారూపాలపై షార్ట్ ఫిలిమ్స్, పాటల పోటీలను పంపించాలని సూచించారు దిల్ రాజుసెప్టెంబరు 30వ తేదీలోపు ఎంట్రీలను పంపించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. నిర్దేశిత గడువులోగా అందిన ఎంట్రీలను నిపుణులతో కూడిన జ్యూరీ సభ్యులు వీక్షించి ఎంపిక చేస్తారని దిల్ రాజు తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే వారికి భవిష్యత్తులోనూ అనేక రకాలుగా ప్రోత్సహం ఇస్తామని చెప్పుకొచ్చారు. ఈ పోటీలకు సంబంధించిన పోస్టర్‌ను (మంగళవారం) విడుదల చేశారు ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు పోటీలో ఎంపికైన షార్ట్ ఫిలిమ్స్‌కు ప్రథమ బహుమతి రూ. 3 లక్షలు, ద్వితీయ బహుమతి రూ. 2 లక్షలు, తృతీయ బహుమతి రూ. 1 లక్ష చొప్పున అందిస్తారని వివరించారు. మరో ఐదుగురికి రూ. 20 వేల చొప్పున కన్సోలేషన్ బహుమతులు అందజేస్తారని ప్రకటించారు. వీటితో పాటు బహుమతి గ్రహీతలకు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలను ప్రదానం చేస్తారని ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు పేర్కొన్నారు.

# రేవంత్ రెడ్డి వల్ల హైదరాబాద్ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలింది



**హైదరాబాద్ :** కాంగ్రెస్ పార్టీ, ముఖ్యంగా రేవంత్ రెడ్డి సృష్టించిన భయం కారణంగా హైదరాబాద్ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలింది అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. గత 22 నెలలుగా కాంగ్రెస్ పార్టీ అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాలపై రాష్ట్ర ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని కేటీఆర్ పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ నుంచి బీఆర్ఎస్ విజయయాత్రను తిరిగి ప్రారంభించాలని కేటీఆ ర్ పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికపై బీఆర్ఎస్ సన్నాహక సమావేశం నిర్వహించిం ది. కేటీఆర్ అధ్యక్షతన జరిగిన ఈ సమాఎ శానికి పార్టీ సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ ప్రసంగించారు. బీఆర్ఎస్ పార్టీ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఘన విజయం సాధిస్తుందని పార్టీ వర్కింగ్ ప్రెసిడెం ట్ కేటీఆర్ అన్నారు. గత 22 నెలలుగా కాంగ్రె స్ పార్టీ అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాలపై రాష్ట్ర ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని ఆయన తెలిపారు. హైదరాబాద్‌ను తెలంగాణ ఆర్థిక ఇంజిన్‌గా మార్చిన గత పదేళ్ల తమ ప్రభుత్వ పాలనకు భిన్నంగా, కాంగ్రెస్ పార్టీ విధానాలు నగరాన్ని పూర్తిగా కుప్పకూల్చేలా ఉన్నాయని, ఈ విషయాన్ని నగర ప్రజలు గమనిస్తున్నారని కేటీఆర్ అన్నారు. హైదరాబాద్ అభివృద్ధి కొనసాగాలంటే భారత రాష్ట్ర సమితి మళ్లీ అధికారంలోకి రావాల్సిందేనని ప్రజలు భావిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ, ముఖ్యంగా రేవంత్ రెడ్డి సృష్టించిన భయ ం కారణంగా హైదరాబాద్ ఆర్థిక వ్యవస్థ కుప్ప కూలిందని, అన్ని రంగాలపై కాంగ్రెస్ అసమర్థ విధానాల ప్రతికూల ప్రభావం తీవ్రంగా ఉందని కేటీఆర్ గుర్తు చేశారు. సమాజంలోని అన్ని వర్గాలు కాంగ్రెస్ అసమర్థ విధానాల వల్ల నష్టపోయాయని ఆయన అన్నారు. హైదరాబాద్‌లో జరిగిన జూబ్లీహిల్స్ నియోజకవర్గ సమావేశానికి కేటీఆర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఉప ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై పార్టీ సీనియర్ నేతలు కేటీఆర్‌తో చర్చించారు. ఈ ఉప ఎన్నికలో పార్టీ నేతలంతా కలిసికట్టుగా పనిచేసి, జూబ్లీహిల్స్ నుంచి భారత రాష్ట్ర సమితి విజయయాత్రను ప్రారంభించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

## నాన్ లోకల్ నిబంధన.. తెలంగాణ విద్యార్థినికి నష్టం



**హైదరాబాద్ :** నిబంధన తీసివేసి న్యాయం చేయాలని వేడుకోలుకాసిపేట, మెడిసిన్ సీట్‌లో నాన్ లోకల్ సమస్యలతో నష్టం జరుగుతున్నదని మంచిర్యాల జిల్లా కాసిపేట లాస్య, ఆమె తల్లిదండ్రులు అంటున్నారు. మంచిర్యాల జిల్లాలోనే నివసిస్తున్నది. ఇక్కడే 10వ తరగతి వరకు చదివి, ఇంటర్ రెండేండ్లు ఏపీలోని విజయవాడలో చదివిం ది. నీట్‌లో 408 సాధించింది.ఎస్సీ విభాగం లో మెడిసిన్‌లో సీటు వచ్చే అవకాశం ఉండ గా, ఇంటర్ ఏపీలో చదవడంతో నీట్ రాష్ట్ర కౌన్సిలింగ్‌లో రిజిస్ట్రేషన్ చేసుకుంటే నాన్ లోకల్‌గా చూపిస్తున్నదన్నారు. తెలంగాణాలో జీవిస్తూ 10వ తరగతి వరకు ఇక్కడే చదవి కేవలం ఇంటర్ రెండేళ్లు బయటకు వెళ్లి వస్తే నాన్ లోకల్‌గా పరిగణిస్తే తమ భవిష్యత్తు ఏం కావాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

# ఆరోగ్యశ్రీ పథకం సేవలు బంద్



**హైదరాబాద్:** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో పేదలకు ఆరోగ్యశ్రీ పథకం ఒక వరం. ఎందుకంటే ఇది తెల్ల రేషన్‌కార్డు కలిగిన వారికి ఖరీదైన వైద్యం అందించడానికి ప్రభుత్వం అందిస్తున్న సహాయ పథకం. ఈ పథకం ద్వారా రూ.5 లక్షల నుండి రూ.10 లక్షల వరకు వైద్య ఖర్చు లను ప్రభుత్వం భరిస్తుంది, తద్వారా పేదలకు నాణ్య మైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయి. ఈ పథకం పేదల ఆరోగ్యానికి భరోసా కల్పించడమే కాకుండా, వారిపై ఆర్థిక భారాన్ని తగ్గిస్తుంది. అలాంటి ఆరోగ్యశ్రీ పథకంపై నీలి నీడలు అలుముకున్నాయి. అనారోగ్యం బారిన పడి తగిన చికిత్స చేయించుకునే స్థోమత లేని పేద ప్రజల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్యశ్రీ పథకానికి బ్రేక్ పడనుంది. ఎంతో మందికి సంజీవనిగా ఉన్న ఆరోగ్యశ్రీ సేవలు ఇకపై కొనసాగుతాయా లేదా అనే అనుమా నాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలు పేరుకుపోవడంతో మంగళవారం అర్ధరాత్రి నుంచి నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేయాలని తెలంగాణ ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ నిర్ణయించింది. ఈ మేరకు 'టీఏ ఎన్‌హెచ్ఏ' రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ వద్దిరాజు రాకేశ్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆరోగ్యశ్రీ కింద అనుసం ధానమైన 323 ప్రైవేటు నెట్‌వర్క్ ఆసుపత్రులకు ప్రభు త్వం నుంచి పెద్దమొత్తంలో బకాయిలు రావాల్సి ఉందని, ఈ విషయమై ఆరోగ్య శాఖ మంత్రి , ఆరోగ్యశ్రీ సీఈవో లను కలిశామని, అయినా తమ సమస్యలు పరిష్కారం కాకపోవడ ంతో విధిలేని పరిస్థితుల్లో సేవలు నిలిపివేస్తున్నట్లు వెల్లడించారు.గత ఏడాది కాలంగా ఆరోగ్యశ్రీకి, 18 నెలలుగా ఈహెచ్ ఎస్‌కు సంబంధి ంచిన బిల్లులను ప్రభుత్వం చెల్లించడం లేదని ఆయన ఆరోపించారు. పేరుకుపో యిన బకాయిల వల్ల ఆస్పత్రుల నిర్వహణ తీవ్ర భారంగా మారింద ని, ఈ పరిస్థితుల్లో సేవల ను కొనసాగించలేమని ఆయన వివరిం చారు. నెట్‌వర్క్ ఆస్పత్రుల లెక్కల ప్రకారం, ప్రభుత్వ బకాయిలు సుమారు రూ.1,200 కోట్ల నుంచి రూ.1,400 కోట్ల వరకు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఆరోగ్యశ్రీ ట్రస్టు సోమవారం నెట్‌వర్క్ ఆస్పత్రులకు రూ.100 కోట్లు విడుదల చేసింది. అయితే, ఈ మొత్తం ఏమాత్రం సరిపోదని, బకాయిలతో పోలిస్తే ఇది చాలా తక్కువని ఆస్పత్రుల యాజమాన్యాలు అసంతృ ప్తి వ్యక్తం చేశాయి. అందుకే ముందుగా ప్రకటించినట్లే సేవలు నిలిపివేయాలన్న నిర్ణయానికే కట్టుబడి ఉన్నట్లు తేల్చిచెప్పాయి.

# స్పెషల్ ఆపరేషన్ చేపట్టిన ఏసీబీ



**హైదరాబాద్:** హైదరాబాద్‌లో స్పెషల్ ఆపరేషన్ చేపట్టింది అవినీతి నిరోధక శాఖ. 18 బృందాలుగా విడిపోయిన ఏసీబీ అధికారులు స్పెషల్ ఆపరేషన్ చేపట్టారు. విద్యుత్ శాఖలో పలువురు ఉన్నతాధికారులపై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో అవినీతి నిరోధక శాఖ రంగంలోకి దిగింది. అందులో భాగంగా హైదరాబాద్ మహానగరంలోని పలు ప్రాంతాలతో పాటు వివిధ జిల్లాల్లో ఏసీబీ అధికారులు సోదాలు చేపట్టారు. మణికొండలో ఏడీఈగా విధులు నిర్వహిస్తున్న అంబేద్కర్ నివాసం, ఆయన బంధువుల నివాసాలతోపాటు ఆయన విధులు నిర్వహిస్తున్న కార్యాలయంలో సైతం సోదాలు చేపట్టారు. ఉదయం 5గంటల నుంచి నగర వ్యాప్తంగా తనిఖీలు చేస్తున్నారు. పెద్దఎత్తున అక్రమాస్తులు కూడబెట్టారన్న సమాచారంతో మణికొండలో విద్యుత్‌శాఖ అడిషనల్ డివిజనల్ ఇంజినీర్ అంబేద్కర్ ఇంట్లో తనిఖీలు చేస్తున్నారు. వందల కోట్ల రూపాయల ఆస్తులు కూడబెట్టినట్టు అంబేద్కర్‌పై గతంలోనే ఎన్నో ఫిర్యాదులు వచ్చాయి. అంబేద్కర్ నివాసం, ఆఫీస్‌తోపాటు బంధువుల ఇళ్లల్లోనూ ప్రస్తుతం సోదాలు కొనసాగుతున్నాయి.

# తారా కళాశాలలో ప్రపంచ ఓజోన్ దినోత్సవం

**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్**

సంగారెడ్డి జిల్లా సదాశివపేటతారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో ఎన్ఎస్ఎస్ విభాగాలు మరియు రసాయన శాస్త్ర విభాగము ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఓజోన్ దినోత్సవం నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ తెలిపినారు. ఈ భూమి పరిరక్షణకు సూర్యకిరణాల నుండి రక్షించేది ఓజోన్ పొర అని, అయితే నగరికరణ, పట్టణీకరణ వల్ల పరిశ్రమలు పెరిగి జల కాలుష్యం, వాయు కాలుష్యం వంటి వాటి వల్ల క్రమంగా ఓజోన్ కొరకు రంధ్రాలు పెరుగుతున్నాయని, ఇదే భవిష్యత్తులో జరిగితే సూర్యుడు యొక్క అతినీలలోహిత కిరణాల ప్రభావము భూమిపై పడి క్యాన్సర్ వంటి ప్రమాదకరమైన వ్యాధులకు కారణమవుతుందని, ఈ ఓజోన్ పొరను రక్షించుకోవలసిన బాధ్యత మన అందరి పైన ఉందని తెలిపినారు. ఓజోన్ పొర, దానికి సంబంధించి న



అంశాలపై విద్యార్థులు పిపిటి ద్వారా వివరించడం జరిగింది. రసాయన శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ పి. వినోద్ కుమార్ మాట్లాడుతూ ఓజోన్ పొర పరిరక్షణ మన అందరి బాధ్యత అని, పర్యావరణంలో సమతుల్యాన్ని పాటిస్తూ అన్ని రకాల కాలుష్యాలను అరికట్టాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని తెలిపినారు. ఈ కార్యక్రమములో రసాయన శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ పి. వినోద్ కుమార్ అధ్యాపకురాలు డాక్టర్ వల్లి సౌభాగ్యం, డాక్టర్ వాణి, ఎన్ఎస్ఎస్ అధికారులు పాల్గొన్నారు.

# ఎంఐఎస్ కోఆర్డినేటర్ శైలజకు సన్మానం



**జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్** జిన్నారం మండల పరిషత్తు కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ ఆదేశాల మేరకు మంగళవారం గురుపూజోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ ఎంఈఓ కుమారస్వామి ఆధ్వర్యంలో ఆయా పాఠశాలల్లో విద్యాభివృద్ధికి సేవలందించిన ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి ఘనంగా సన్మానించారు. మానవ వనరుల అభివృద్ధిలో విశేష సేవలను అందిస్తున్న ఎంఐఎస్ కోఆర్డినేటర్ శైలజకు ఎంఈఓ జెడ్పీహెచ్ఎంలు విజయ్ కుమార్ తదితరులు జ్ఞాపికను అందించి ఘనంగా సన్మానించారు. అవార్డు అందుకోవడం పై ఎంఐఎస్ కోఆర్డినేటర్ శైలజ సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అవార్డు గ్రహీతలు, జడ్పీహెచ్ఎంలు, సీఆర్పీలు సిబ్బంది పాల్గొన్నారు.

# దంచి కొట్టిన వాన నీట మునిగిన పంటలు

**- రైతులను ఆదుకునేది ఎవరు.**
**- నష్టపరిహారం అందించి ఆదుకోవాలని పలు గ్రామాల రైతులు కోరుతున్నారు**

**(వాస్తవ తెలంగాణ పత్రిక ప్రతినిధిలి**

సెప్టెబరు17. పుల్కల్ ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు తమ కళ్ళముందే పూర్తిగా మునిగిపోవడంతో రైతన్నలు దిక్కుతోచని పరిస్థితిలో పడ్డారు పంటల సాగు కోసం ఆయా గ్రామాల రైతులు వడ్డీ వ్యాపారుల వద్ద అధిక వడ్డీలకు రుణాలు తెచ్చి పలు రకాల పంటలను సాగు చేశారు తాము ఆరుగాలం కష్టపడి సాగు చేసిన పంటలు చేతికి వచ్చే దశలో గత 15 రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు తమ పంటలు పూర్తిగా నీడ మునిగిపోవడమే కాకుండా తీవ్ర నష్టం వాటిల్లిందని ఉల్కల్ గ్రామానికి చెందిన కల్లపల్లి .బుచ్చం పెద్ద గొల్ల రాములు .తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అటు పంట సాగు కోసం తెచ్చిన అప్పులు పెరిగిపోవడమే కాకుండా ఇటు సావు చేసిన పంట



చేతికి రాకపోవడంతో రైతన్నలు ఉక్కిరిబిక్కిరి పడుతున్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పంటలు నష్టపోయిన రైతన్నలను వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే స్పందించి నష్టపోయిన పంటలను గుర్తించి తమకు పంట నష్టపరిహారం అందేలా చూడాలని వారు అన్నారు ఇప్పటికే రైతన్నలు అష్ట కష్టాలు పడుతున్నప్పటికీ వరుణుడి ప్రతాపంతో సావు చేసిన పం



టలు చేతికి వచ్చే దశలో పూర్తిగా నీటి పాలు కావడంతో రైతన్నలు దిక్కుతోచని పరిస్థితిలో పడ్డారు వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని సమేత శాఖ అధికారులు స్పందించి నష్టపోయిన రైతన్నలను అందించి ఆదుకోవాలని పుల్కల్ గ్రామానికి చెందిన కల్లపల్లి బుచ్చం గొల్ల రాములు పలు గ్రామాల రైతులు కోరుతున్నారు

# మేడ్చల్ ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీ అధ్యక్షులుగా శ్రీ కంకనాల సత్యపాల్ రెడ్డి

**- ప్రధాన కార్యదర్శిగా బొమ్మ వెంకట్**



**మేడ్చల్ వాస్తవ తెలంగాణ న్యూస్:** మేడ్చల్ మున్సిపాలిటీ,ఉమ్మడి మేడ్చల్ మండల ఎలక్ట్రానిక్ మీడియా మాజీ అధ్యక్షులు మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మేడ్చల్ మున్సిపాలిటీ,ఉమ్మడి మేడ్చల్ మండల ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీ అధ్యక్షులుగా శ్రీ కంకనాల సత్యపాల్ రెడ్డి,ప్రధాన కార్యదర్శిగా శ్రీ బొమ్మ వెంకట్ గుప్తా,ఉపాధ్యక్షులుగా మహమ్మద్ ఖాజా మొహునిద్దీన్,శ్రీ ఉషిగారి దయానంద్ ముదిరాజ్,కోశాధికారిగా శ్రీ ముప్పిడి రాజశేఖర్ లు నియమితులైన సందర్భంగా కమిటీ సభ్యులందరికీ హృదయ పూర్వక హార్ధిక శుభాకాంక్షలు తెలిపిన మేడ్చల్ ప్రింట్ మీడియా మరియు ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్స్.

# పరిశోధనలో ప్రసిద్ధ పత్రిక వైలీ సంపాదకురాలితో ముఖాముఖి

**సంగారెడ్డి,వాస్తవ తెలంగాణ న్యూస్:**

ప్రచురణ, విద్య, పరిశోధనలో ప్రపంచ ప్రసిద్ధి చెందిన వైలీ పత్రిక సంపాదకురాలు డాక్టర్ స్వాగత బెనర్జీతో ముఖాముఖి కార్యక్రమం 'మీట్ ది ఎడిటర్'ని మంగళవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని జ్ఞాన భండాగారం (లైబ్రరీ)లో నిర్వహించారు. సమర్థవంతమైన పరిశోధన, ప్రచురణపై వ్యూహాలు ఇతివృత్తంగా సాగిన ఈ కార్యక్రమంలో ఐర్లాండ్ లోని ట్రినిటీ కాలేజ్ డబ్లిన్ నుంచి రసాయన శాస్త్రంలో పీహెచ్ డీ పట్టా పొందిన డాక్టర్ బెనర్జీ, తన పోస్ట్ డాక్టోరల్ లో భాగంగా టెక్నికల్ యూనివర్సిటీ డబ్లిన్, యూనివర్సిటీ కాలేజ్ కార్క్, హైదరాబాదులోని ఉస్మానియా విశ్వవిద్యాలయాలలో పొందిన అనుభవాన్ని వక్తలతో పంచుకున్నారు.ఒక మంచి పరిశోధనా పత్రాన్ని రూపొందించడానికి అనుసరించాల్సిన వ్యూహాలు, దానిని ప్రచురించడానికి సరైన పత్రికను ఎంచుకోవడం (జర్నల్ మెట్రిక్స్), ఆ పత్రిక పరిధిని అర్థం చేసుకోవడం, పరిశోధనా పత్రాన్ని విశ్లేషించి, నాణ్యత,



వాస్తవాలు, ప్రామాణికతను అంచనా వేయడానికి (పీర్-రివ్యూ) తగిన మార్గనిర్దేశనం, సంపాదకీయ అంచనాలకు తగ్గట్టుగా ఆయా పత్రాలు ఉన్నాయా అని సమీక్షించడం, ఉల్లేఖన ప్రభావాన్ని పెంచడంలో ఓపెన్-యాక్సెస్ ప్రచురణ పాత్ర వంటి అంశాలపై ఆమె విలువైన అంతర్దృష్టులను సదస్యులతో పంచుకున్నారు. గీతం అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు



ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని, తమ సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు.తొలుత, విలే ప్రతినిధి రాహుల్ దాస్ గుప్తా విలే వెబ్ సైట్ ను ఎలా వినియోగించుకోవాలో వివరించారు. ఆంగ్ల, ఇతర భాషల విభాగాధిపతి డాక్టర్ సయంతన్ మండల్ అతిథిని స్వాగతించి, కార్యక్రమానికి మంచి ఆరంభాన్నిచ్చారు.

# అక్రమ కట్టడాలపై టీపిఓ తో వాగ్వాదం



**మేడ్చల్ వాస్తవ తెలంగాణ**మేడ్చల్, మేడ్చల్ పట్టణంలో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నప్పటికీ చర్యలు తీసుకోకపోవడంపై టౌన్ ప్లానింగ్ అధికారి రాధాకృష్ణారెడ్డి తో బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముల్లంగిరి శ్రీహరి చారి, బిజెపి నాయకులు పాతూరి సుధాకర్ రెడ్డి వాగ్వాదానికి దిగారు. మంగళవారం టి పి ఓ ను కలిసి గతంలో తాము ఇచ్చిన ఫిర్యాదులపై ఏమి చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు. తమ ఫిర్యాదులపై నెలల తరబడి చర్యలు తీసుకోకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పెద్ద వాణిజ్య సంస్థలు, భవనాలు మున్సిపల్ అనుమతి లేకుండా నిర్మిస్తున్నారన్నారు. పిస్తా హౌస్, ఐటిఐ ఎదురుగా సంతోష్ ధాబా, లైవ్ కిచెన్ లకు అనుమతి లేదన్నారు. కేఎల్ఆర్ కాలనీలో కమాన్ దగ్గర రెండంతస్తులకు అనుమతి తీసుకొని అదనంగా మరికొన్ని అంతస్తులు నిర్మిస్తున్నారన్నారు. కేఎల్ఆర్ లో ఒక్క భవనాన్ని కూడా అనుమతులకు అనుగుణంగా నిర్మించడం లేదన్నారు. అక్రమ నిర్మాణాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని, లేకుంటే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని వారు స్పష్టం చేశారు.

# ఇందిరమ్మ ప్రభుత్వం కాదు బకాయిల ప్రభుత్వం

**- ఎమ్మెల్సీ డా. చిన్న మైల్ అంజిరెడ్డి**

**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:**

రాష్టంలో ఇందిరమ్మ ప్రభుత్వం కాదు.. బకాయిల పాలనా కొనసాగుతుందని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ చిన్న మైల్ అంజిరెడ్డి అన్నారు. మంగళవారం మాట్లాడుతూ..నిన్న ఫీజు బకాయిల కోసం విద్యాసంస్థలు బంద్..నేడు ఆరోగ్యశ్రీ బిల్లులు కోసం ఆసుపత్రిల్లో ఆరోగ్య శ్రీ సేవలు బంద్ ను ప్రకటించేయని తెలిపారు. రాష్ట్రములో ఇందిరమ్మ ప్రభుత్వం కాదు.. బకాయిల ప్రభుత్వం కొనసాగుతుందన్నారు.ఈ అసమర్థ ప్రభుత్వ విధానాలతో విద్యార్థులకు కార్పొరేట్ చదువు, ఇప్పుడు పేద ప్రజలు కార్పొరేట్ వైద్యం అందని ద్రాక్ష లా మారుతుందన్నారు. విద్యా, వైద్యం మీద ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన ప్రభుత్వం చేతులేత్తడం దారుణమన్నారు. బడా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించేందుకు కోట్ల రూపాయలు మంజూరు చేస్తున్న రేవంత్ సర్కార్.. విద్యార్థులకు ఫీజులు ఇవ్వడానికి, పేద ప్రజల ట్రీట్మెంట్ సంబంధించిన ఆరోగ్యశ్రీ బిల్లులు ఇవ్వడానికి పైసలు లేవని చెప్పడం ఎంత వరకు సబబు?ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి రూ. 1700 కోట్ల ఫీజు బకాయిలు, అదే విధంగా రూ. 1200 కోట్ల ఆరోగ్య శ్రీ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం. లేని యెడల బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.



# ఆసాని కుంటలో రసాయన వ్యర్థాల పారబోత

**- స్థానికుల ఫిర్యాదుతో పీసీబీ అధికారులు పరిశీలన**

**జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:**సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం బొల్లారం మున్సిపల్ పరిధి పారిశ్రామికవాడలోని గుర్తుతెలియని వ్యక్తులు రసాయన వ్యర్థ జలాలను పారబోశారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. స్థానికుల ఫిర్యాదుతో పీసీబీ అధికారులు, ఎన్విరాన్మెంట్ సైంటిస్ట్ రవీందర్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. వారు అక్కడే వదిలి వెళ్లిన డ్రమ్ముల నుండి వ్యర్థ జలాల శాంపిల్స్ సేకరించారు. ఆ వ్యర్థాలను ల్యాబ్కు పంపించారు. ల్యాబ్ రిపోర్టుల ఆధారంగా బాధ్యులైన పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.



# మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం

**మేడ్చల్ వాస్తవ తెలంగాణ**

కండ్లకోయ్య ఆక్సిజన్ పార్కు ముందు మంగళవారం రోజు మధ్యాహ్నం 2:00 గంటల సమయంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది ప్రమాదానికి సంబంధించిన వివరాలు మేడ్చల్ మెడిసిటీ కళాశాలలో ఎంబీబీఎస్ మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని ఇస్లావత్ అనూష(20) తన స్నేహితుడు మహేశ్వర్ రెడ్డితో కలిసి ఫ్యాషన్ బైక్ గల వాహనంపై ప్రయని స్తుండగాఆక్సిజన్ పార్క్ బస్ స్టాప్ సమీపంలో వెనక నుండి వేగంగావస్తున్న లారీ ద్విచక్రవాహనాన్ని వెనక నుండి ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనంపైప్రయాణిస్తున్న అనూష లారీ కింద పడిపోయింది. అనుషఅక్కడికక్కడే మృతిచెందగా. తీవ్ర గాయాల పాలైన



మహేశ్వంరెడ్డిని చికిత్స కోసం మేడ్చల్ పట్టణంలోని ఓ ప్రయివేట్ ఆస్పత్రి కితరలించారు చికిత్స పొందుతూ మహేశ్వర్ రెడ్డి సైతం ప్రాణాలుకోల్పోయాడు ప్రమాదానికి కారకుడైన లారీ డ్రైవర్ పరారీలోఉన్నట్లు సమాచారం లారీని నిర్లక్ష్యంగా ప్రమాదంగా నడపడం వల్లనేప్రమాదం జరిగిందని ఇట్టి విషయంలో మేడ్చల్ పోలీసులు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు అనూష వరంగల్ వాసిగాగుర్తించారు మృతుడు మహేశ్వర్ రెడ్డి వివరాలు తెలియాల్సి ఉంది.

# నగరంలో ఏబీవీపీ విద్యార్థుల ఆందోళన హైదరాబాద్ కలెక్టరేట్ వద్ద ఉద్రిక్తత



**హైదరాబాద్:** నగరంలో ఏబీవీపీ విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. కలెక్టరేట్ కార్యాలయం ముందు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలంటూ నిరసన చేపట్టారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకున్నాయి. రూ. 8500 కోట్ల బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బారికేడ్లు నెట్టుకుంటూ.. కలెక్టరేట్ లోపలికి వెళ్లేందుకు విద్యార్థులు యత్నించారు. సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసు బలగాలు విద్యార్థులను అడ్డుకున్నారు. దీంతో నేతలకు, పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. దీంతో ఏబీవీపీ నేతలను, విద్యార్థులను పోలీసులు అరెస్ట్ చేసి సైదాబాద్ పీఎస్‌కు తరలించారు.

# నగరంలో పలు-చోట్ల ఏసీబీ సోదాలు




**హైదరాబాద్, సెప్టెంబర్ 16:** విద్యుత్ శాఖలో పలువురు ఉన్నతాధికారులపై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు రంగంలోకి దిగారు. అందులో భాగంగా హైదరాబాద్ మహానగరంలోని మణికొండలో ఏడీఈగా విధులు నిర్వహిస్తున్న అంబేద ్కర్ నివాసం, ఆయన బంధువుల ని ఆయన కార్యాలయం లో సైతం సోదాలు చేపట్టారు.నగరంలోని మణికొండ, నార్సింగ్ డివిజన్లలో ఏడీగా అంబేద్కర్ విధులు నిర్వర్తిస్తున్నారు. అయితే ఈ తనిఖీల్లో భాగంగా అక్రమాస్తులకు సంబంధించిన డాక్యుమెంట్లను ఏసీబీ అధికారులు పరిశీలిస్తున్నారు. మరోవైపు.. భారీగా వ్యవసాయ భూములు, స్థలాలతోపాటు భవనాలను అంబేద్కర్ కొనుగోలు చేసినట్లు సమాచారం.అయితే ఇలా కూడబెట్టిన ఆస్తులకు తన బంధువులను బినామీలుగా సదరు అధికారి అంబేద్కర్ ఉంచినట్లు ఏసీబీ అధికారులు కనుగొన్నారు. దాంతో అంబేద్కర్ అవినీతి ఆస్తుల చిట్టాను ఏసీబీ అధికారులు లెక్కిస్తున్నారు. అలాగే అంబేద్కర్‌కు హైదరాబాద్‌తో సహా పలు జిల్లాల్లో ఆస్తులు ఉన్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో ఏసీబీ అధికారులు 15 బృందాలుగా ఏర్పడి ఈ సోదాలు చేపట్టారు. ప్రస్తుతం ఈ సోదాలు కొనసాగుతున్నాయి.

# ఏడీఈ అంబేద్కర్ బంధువు ఇంట్లో రూ. 2 కోట్ల నగదు సీజ్



**హైదరాబాద్ :** విద్యుత్ శాఖ ఏడీఈ అంబేద్కర్ నివాసంతో పాటు ఆయన బంధువుల ఇంట్లో కూడా ఏసీబీ అధికారుల సోదాలు కొనసాగుతున్నాయి. అయితే అంబేద్కర్ నివాసంతో పాటు బంధువుల ఇంట్లో లెక్కలేనంతా డబ్బు బయటపడుతుంది. ఆస్తులు కూడా భారీ స్థాయిలో వెలుగు చూస్తున్నాయి. అంబేద్కర్ బంధువు ఇంట్లో రూ. 2 కోట్ల నగదు పట్టుబడినట్లు ఏసీబీ అధికారులు వెల్లడించారు. భారీగా బంగారం కూడా పట్టుబడింది. ఈ బంగారం విలువను కూడా అధికారులు లెక్కిస్తున్నారు.రూ. 2 కోట్ల నగదును చూసి ఏసీబీ అధికారులు విస్తుపోయారు. అన్ని రూ. 500 నోట్ల కట్టలే ఉన్నాయి. రూ. 200 నోట్ల కట్టలు ఒకట్రెండు ఉన్నాయి. ఈ నగదును లెక్కపెట్టేందుకు నోట్ల లెక్కింపు యంత్రాల సహాయం తీసుకున్నారు అధికారులు. సాయంత్రంలోగా మరిన్ని ఆస్తులు బయటపడే అవకాశం ఉంది.ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నాయనే ఆరోపణ నేపథ్యంలో విద్యుత్ శాఖ ఏడీఈ అంబేద్కర్ ఇంట్లో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఏడీఈ బంధువులు, కుటుంబ సభ్యుల ఇళ్లలో అధికారులు మొత్తం 15 బృందాలుగా విడిపోయి గచ్చిబౌలి , మాదాపూర్ , హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్, నల్గొండ జిల్లాల్లో పలుచోట్ల సోదాలు చేపట్టారు.ఈ క్రమంలో తనిఖీల్లో భాగంగా భారీ ఆస్తులు బయటపడుతున్నాయి. గచ్చిబౌలిలో ఖరీదైన భవనం గుర్తించినట్లుగా ఏసీబీ డీఎస్పీ ఆనంద్ వెల్లడించారు. అదేవిధంగా సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్‌లో 10 ఎకరాల వ్యవసాయ భూమిని అంబేద్కర్ కొనుగోలు చేశారని పేర్కొన్నారు. అక్కడే మరో వెయ్యి గజాల్లో వ్యవసాయ క్షేత్రం కూడా ఉన్నట్లుగా గుర్తించామని అన్నారు. విద్యుత్ శాఖ ఏడీఈ అంబేద్కర్ ఆస్తులపై సోదాలు ముగిశాక మరిన్ని వివరాలు వెల్లడిస్తాం ఏసీబీ డీఎస్పీ ఆనంద్ తెలిపారు.

# తినడానికి బియ్యం కూడా లేవు కన్నీరు పెట్టుకున్న మహిళా ఉద్యోగి



**హైదరాబాద్ :** వైద్యారోగ్య కుటుంబ సంక్షేమ శాఖలో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు వేతనాలు రాక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఐదు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని కాంగ్రెస్ సర్కార్ తమపై దయ ఉంచి ఇప్పటికైనా పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. హైదరాబాద్ పట్టణ ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం వద్ద ఔట్ సోర్సింగ్ మహిళా ఉద్యోగి మాట్లాడుతూ కన్నీరు పెట్టుకున్నారు. మహబూబాబాద్ జిల్లాలోని గార్ల నుంచి వచ్చాను. ఈసీజీ టెక్నీషియన్‌గా పని చేస్తున్నాను. ఐదు నెలల నుంచి జీతాల్లేవు.. పిల్లలను ఎలా పోషించుకోవాలి.. మేం ఎలా బతకాలో అర్థం కావడం లేదు. ఫేస్ యాప్‌లో కూడా ప్రతి రోజు అటెండెన్స్ వేస్తున్నాం. అయినా కూడా జీతాలు ఇవ్వడం లేదు. కనీసం సెలవులు కూడా ఇవ్వడం లేదు. చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. పిల్లల ఫీజులు కూడా కట్టలేని పరిస్థితి నెలకొంది. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే మమ్మల్ని ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు అంటూ హేళన చేస్తూ విలువ ఇవ్వడం లేదు. ఒక్క ఔట్ సోర్సింగ్ ఉద్యోగితో సంబంధం లేని పనులు చేయిస్తున్నారు. తినడానికి కూడా బియ్యం లేవు అంటూ ఆమె కన్నీరు పెట్టుకున్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రోజుకో కొత్త ట్విస్ట్

**హైదరాబాద్, సెప్టెంబర్ 16:** ఉప ఎన్నిక సమీపిస్తున్న తరుణంలో జూబ్లీహిల్స్‌లో రాజకీయం రోజుకో కొత్త ట్విస్ట్ తెరపైకి వస్తోంది. తాజా ఈ ఉప ఎన్నికల్లో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న బరిలో దిగుతున్నట్లు తెలుస్తోంది. బీసీ నినాదానంతో ఆయన ఈ ఎన్నికల్లో పోటీ చేయనున్నారని సమాచారం. అలాగే ఈ ఉప ఎన్నికల్లో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సైతం పోటీ చేస్తుందనే ప్రచారం జరుగుతోంది. ఇక ఈ ఎన్నికల్లో ప్రధాన పార్టీలు నువ్వా నేనా అన్నట్లు బరిలోకి దిగేందుకు సన్నాహాకాలు చేస్తున్నాయి.బీఆర్ఎస్ మళ్లీ జూబ్లీహిల్స్ స్థానాన్ని తామే కైవసం చేసుకునేందుకు వ్యూహాత్మకంగా పావులు కదుపుతోంది. అందులో భాగంగా మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ భార్య సునీతను బరిలోకి దింపేందుకు సన్నాహాకాలు చేస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. మరోవైపు ఇప్పటికే ఈ నియోజకవర్గంలోని డివిజన్ నేతలతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. వరుసగా సమావేశమవుతూ.. వారికి




దిశానిర్దేశం చేస్తున్నారు. అలాగే జనంలోకి వెళ్లి.. అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వేళ ఇచ్చిన హామీలకు ఎలా మంగళం పాడిందో వివరించాలంటూ కేటీఆర్ ఇప్పటికే సోదాహరణగా వివరించారు.ఇంకోవైపు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రభావం త్వరలో జరగనున్న జీహెచ్ఎంసీ ఎన్నికలపై పడుతుందని సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే స్పష్టం చేశారు. ఆ క్రమంలో నియోజకవర్గ నేతలు, పార్టీ నేతలతో ఆయన ఆదివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చేయాలని ఈ సందర్భంగా నేతలకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అదీకాక.. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్‌లోని అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించలేదు.ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పార్టీ ఘన విజయం సాధించాలంటూ సీఎం రేవంత్ రెడ్డి కృత నిశ్చయంతో ఉన్నారు. అందుకోసం ప్రణాళికులు సిద్ధం చేస్తున్నారు. ఇక కల్వకుంట్ల కవితను పార్టీ నుంచి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సస్పెండ్ చేశారు. దీంతో ఆమె సైతం ఆ పార్టీకి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. దీంతో తెలంగాణ జాగృతి తరుపున ఆమె సైతం ఈ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం లేకపోలేదనే ఒక ప్రచారం సాగుతోంది.

# మీ రాజకీయాల కోసం మా పిల్లల భవిష్యత్తు నాశనం చేయవద్దు

**హైదరాబాద్:** తమ పిల్లల భవిష్యత్తుతో రాజకీయాలు చేయవద్దని గ్రూప్-1 ర్యాంకర్ల తల్లిదండ్రులు కోరారు. రూ.3 కోట్లు ఇచ్చి ఉద్యోగాలు కొనుక్కున్నారని కొందరు ఆరోపించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రూప్-1 ర్యాంకర్లు, వారి తల్లిదండ్రులు హైదరాబాద్?లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. అసత్య ఆరోపణలతో గ్రూప్?-1 ర్యాంకర్లను మనోవేదనకు గురిచేస్తున్నారని పలువురు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తూ కన్నీళ్లు పెట్టుకున్నారు.ఆ ఆరోపణలను నిరూపించాలి : గ్రూప్-1 పరీక్షల వివాదాన్ని రాజకీయంగా వాడుకోవద్దని పలువురి తల్లిదండ్రులు విజ్ఞప్తి చేశారు. కొందరు రాజకీయ నేతలు అసత్య ఆరోపణలు చేస్తున్నారని, వాటిని నిరూపించాలని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు చేసి, ఓ పూట తిని మరో పూట తినక రెక్కలు ముక్కలయ్యేలా తమ పిల్లలను కష్టపడి చదివించామని, ఎన్నో త్యాగాలు చేసి చదివిస్తే చివరికి రూ.3 కోట్లు ఇచ్చి ఉద్యోగాలు కొనుక్కున్నట్లు తమపై నిందలు వేస్తున్నారని వాపోయారు. తమకు అంత స్థోమత లేదని, మీ రాజకీయాల కోసం మా పిల్లల భవిష్యత్తును నాశనం చేయొద్దని వేడుకున్నారు.మీ రాజకీయాల కోసం మా పిల్లల భవిష్యత్తు నాశనం చేయవద్దు: గ్రూప్?-1 ర్యాంకర్ల తల్లిదండ్రులు %"రాజకీయ నేతలు అసత్య ఆరోపణలు చేస్తున్నారు. ఎన్నో త్యాగాలు చేసి చదివిస్తే రూ.3 కోట్లకు ఉద్యోగాలు కొన్నామని మాపై నిందలు వేస్తున్నారు. ఫలితాలు వచ్చాక కొత్తగా ఈ తరహా రాజకీయం చేస్తున్నారు. నిందలు వేసి మమ్మల్ని తీవ్రమైన మనోవేదనకు గురిచేయొద్దు" -46వ



ర్యాంకర్ తండ్రి ఆవేద అన్ని పార్టీల నేతలు సహకరించాలి : గ్రూప్?-1 పోస్టులు కొన్నామనే ప్రచారంతో తమ పిల్లలు ఇబ్బంది పడుతున్నారని, ఉద్యోగాలు కొనుక్కున్నామన్న ఆరోపణలపై ఎలాంటి విచారణకైనా తాము సిద్ధంగా ఉన్నట్లు తల్లిదండ్రులు తెలిపారు. నిందలు వేసి తమను మనోవేదనకు గురిచేయొద్దని, అన్ని పార్టీల నేతలు సహకరించి తమ బాధలు అర్థం చేసుకోవాలని సూచించారు. లేనిపోని దుష్ప్రచారాలు వ్యాప్తి చేయకుండా వాస్తవాలను తెలపాలని, తమ పిల్లలు ఎంతో కష్టపడి గ్రూప్-1 పరీక్షలు రాసి ర్యాంక్ సాధించారని చెప్పారు. హైకోర్టు తమకు న్యాయం చేయాలని తల్లిదండ్రులు కోరారు."అసలు ఉద్యోగం అమ్మింది ఎవరు? కొన్నది ఎవరు? వీటికి ఆధారాలు చూపించాలి. నా కుమారుడికి గతంలో సబ్?ఇన్స్?పెక్టర్? ఉద్యోగం వస్తే గ్రూప్-1 ఉద్యోగం కోసం చదివాడు. ఇప్పుడు ఇలా ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడమేంటి?"- 60వ ర్యాంకర్ మహేశ్ తండ్రి ఈనెల 9వ తేదీన గ్రూప్-1 పరీక్ష మెయిన్స్ ఫలితాలను రద్దు చేస్తూ తెలంగాణ హైకోర్టు సింగిల్? బెంచ్? తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. గ్రూప్-1 పరీక్షల నిర్వహణ, మూల్యాంకనం, హాల్?టికెట్?, అభ్యర్థుల సంఖ్య పరంగా చూస్తే అవకతవకలు జరిగాయని భావించి వాటిని రద్దు చేయాలని కోరుతూ కొందరు, వాటిని రద్దు చేయరాదంటూ మరికొందరు దాఖలు చేసిన 12 పిటిషన్‌లపై విచారణ జరిపిన హైకోర్టు 222 పేజీల తీర్పును వెలువరించింది. ఈ నేపథ్యంలో మంగళవారం గ్రూప్?-1 ర్యాంకర్ల తల్లిదండ్రులు హైదరాబాద్?లో మీడియా సమావేశం నిర్వహించారు."నా భర్త చనిపోతే ఓ పాఠశాలలో కేవలం రూ.10వేల జీతానికి పనిచేస్తున్నా. రూ.30 వేలను ఎప్పుడూ నా కళ్లతో చూడలేదు. రూ.3 కోట్లకు ఉద్యోగం కొన్నట్లు రుజువు చేస్తే నా మరణ శాసనం నేనే రాసుకుంటా. మా అబ్బాయికి అలాంటి ఉద్యోగం కూడా అవసరం లేదు" -368వ ర్యాంకర్ తల్లి"ఎంతో కృషి, పట్టుదల, కసితో గ్రూప్-1లో ర్యాంక్ సాధిస్తే కొంతమంది స్వార్థపరులు రాజకీయం చేస్తున్నారు. ఓపిక, సహనంతో ఉంటున్నాం. ఇప్పుడు నాకు చాలా బాధగా ఉంది. రూ.3 కోట్లు కాదు రూ.30 లక్షల బ్యాంక్ బ్యాలెన్స్ ఎప్పుడు కూడా చూడలేదు. రాత్రి పగలు తేడా లేకుండా కూలి పనులు చేసుకుని చదివించుకున్నా"

# ట్రాన్స్‌జెండర్‌లకు గౌరవం రేవంత్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం

**హైదరాబాద్,సెప్టెంబరు16:** హైదరాబాద్ మెట్రో లో 20 మంది ట్రాన్స్‌జెండర్ల ను సెక్యూరిటీ గార్డులుగా నియమించింది తెలంగాణ ప్రభుత్వం. ఈ క్రమంలో మెట్రో రైల్ లిమిటెడ్ సెక్యూరిటీ గార్డులుగా నియమిస్తూ నియామక పత్రాలు అందజేశారు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్. సెక్యూరిటీ గార్డు నియామకాల కోసం దాదాపు 300 నుంచి 400 మంది దరఖాస్తు చేసుకోగా, నైపుణ్యం కలిగిన వారిని ఎంపిక చేసింది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం.ఆదర్శంగా నిలవాలి: మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. ట్రాన్స్‌జెండర్ల అభ్యున్నతికి, వారు ఆత్మగౌరవంతో జీవించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



సంకల్పించారని.. ఈ నేపథ్యంలోనే వీరిని నియమించారని పేర్కొన్నారు. ట్రాన్స్‌జెండర్లు సమాజంలో గౌరవంగా బతకాలనే ఉద్దేశంతో ఈ అవకాశం కల్పించామని ఉద్ఘాటించారు. వారు కష్టపడి పనిచేయాలని సూచించారు. ఇతర ట్రాన్స్‌జెండర్లకు కూడా ఆదర్శంగా నిలవాలని చెప్పుకొచ్చారు. వీరు ఈ సమాజానికి ఏ మాత్రం తక్కువ కాదని నిరూపించుకోవాలని తెలిపారు. ట్రాన్స్‌జెండర్‌లకు ఇచ్చిన హామీలను సీఎం రేవంత్‌రెడ్డి కచ్చితంగా అమలు చేస్తారని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు.

# బీజేపీ భక్తులు సూడో జాతీయవాదులు: కేటీఆర్

**హైదరాబాద్:** బీజేపీ భక్తులు సూడో జాతీయవాదులు అని, కానీ బీఆర్ఎస్ మాత్రం నిఖార్సైన జాతీయవాద పార్టీ అని కేటీఆర్ అన్నారు. తమకు జాతీయవాదం అంటే ప్రతి భారతీయుడిని సమానంగా చూడడం అని, కులం.. మతం.. వర్గంతో బేధభావం లేకుండా ఉంటామన్నారు. జాతీయవాదానికి, అతివాద దేశభక్తి మధ్య ఉన్న తేడాను గమనించాలన్నారు. తన ట్వీట్‌లో జైహింద్ అని పేర్కొన్న కేటీఆర్ .. పెహల్గామ్ ఉగ్రదాడి బాధిత కుటుంబాల మనోవేదనకు చెందిన కొన్ని న్యూస్ క్లిప్‌లను ప్రజెంట్ చేశారు.బీజేపీ మద్దతుదారులు రాజ్యాంగాన్ని, సుప్రీంకోర్టు ఆదేశాలను గౌరవించడం లేదని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్() అన్నారు. వక్ఫ్ సవరణ చట్టాన్ని అడ్డుకుంటూ సుప్రీంకోర్టు స్టే ఇవ్వడాన్ని బీఆర్ఎస్ పార్టీ స్వాగతం పలికిందని, కానీ బీఆర్ఎస్ వైఖరి పట్ల అసంతృప్తితో ఉన్న బీజేపీ భక్తులు .. అటు భారత రాజ్యాంగాన్ని పెహల్గామ్ ఉగ్రదాడి బాధిత కుటుంబాల మనోవేదనకు చెందిన కొన్ని న్యూస్ క్లిప్‌లను ప్రజెంట్ చేశారు.బీజేపీ మద్దతుదారులు కానీ, అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలను కానీ గౌరవించడం



లేదని కేటీఆర్ పేర్కొన్నారు. సోషల్ మీడియా అకౌంట్ ఎక్స్‌లో ఆయన ఈ కామెంట్ చేశారు.సిగ్గులేని రీతిలో బీజేపీ నేతలు కపటత్వాన్ని ప్రదర్శిస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. ఆసియాకప్‌లో పాకిస్థాన్ తో భారత్ తలపడడాన్ని గుర్తు చేస్తూ పెహల్గామ్ ఉగ్రవాద బాధిత కుటుంబాలు తీవ్ర నిరసన వ్యక్తం చేసినా.. బీజేపీ మాత్రం ఏమాత్రం పట్టించుకోనట్లు వ్యవహరించిందని విమర్శించారు. పెహల్గామ్ దాడిలో 26 మంది అమాయ జరిగి అయిదు నెలలు కూడా పూర్తి కాలే దని, పాక్ ప్రేరేపిత ఉగ్రవాదానికి వాళ్లు బలయ్యారని, కానీ భారతీయ నేలపై ఉగ్రవాదాన్ని స్పాన్సర్ చేస్తున్న దేశంతో టీమిండియా పోటీపడడం పట్ల బీజేపీలో ఎటువంటి పశ్చా త్తాపం లేదని ఆయన అన్నారు. బాధిత కుటుంబాలు నిరసన వ్యక్తం చేసినా అమానవీయకర రీతిలో మోసం చేశారన్నారు.

# మూసీలో బట్టలు లేకుండా మహిళ డెడ్ బాడీ

**హైదరాబాద్, సెప్టెంబర్ 16:** తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ కిస్మత్ పూర్‌లో దారుణ హత్య జరిగింది. 3 రోజుల క్రితం మహిళను హత్య చేసి మూసి నదిలో పడేశారు. స్థానికులు పోలీసులకు సమాచారం అందజేయడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. సంఘటనా స్థలానికి చేరుకున్న రాజేంద్రనగర్ ఇన్‌స్పెక్టర్ క్యాస్ట్రో.. మహిళ మృతదేహంగా గుర్తించారు. మహిళా ఒంటిపై దుస్తులు లేకపోవడంతో హత్య చేసినట్టుగా తెలుస్తుంది. ఈ హత్యకు గల కారణాలపై రాజేంద్రనగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు. అతి త్వరలోనే ఈ హత్యకు గల నిందితులను అరెస్టు చేస్తామని తెలిపారు.రాజేంద్రనగర్ కిస్మత్ పూర్‌లో మహిళ డెడ్ బాడీ కలకలం. గుర్తు తెలియని మహిళ ్లను హత్య చేసిన దుండగులు. అత్యాచారం చేసి ఆపై హత్య చేసినట్లు అనుమానం. మృత దేహంపై బట్టలు లేకపోవడంతో రేప్ అండ్ మర్డర్‌గా అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఘటన స్థలానికి చేరుకున్న రాజేంద్రనగర్ పోలీసులు, క్లూస్ టీమ్ బృందాలు పలు ఆధారాలు స్వేకరిస్తున్నాయి. కిస్మత్ పూర్ బ్రిడ్జి కిందకి మహిళలను తీసుకొని వెళ్ళి అత్యాచారం చేసి ఆపై హత్య చేసినట్లు అనుమానిస్తున్న పోలీసులు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న రాజేంద్రనగర్ పోలీసులు.మూసీలో బట్టలు లేకుండా మహిళ డెడ్ బాడీ.. అంతు చిక్కని మిస్టరీగా మర్డర్ కేసు



!రాజేంద్ర నగర్ ఇన్స్పెక్టర్ క్యాస్ట్రో తెలిపిన వివరాల ప్రకారం. .మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో కిస్మత్ పురా డెడ్ బాడీని చూసి స్థానికులు సమాచారం అందించారు. వెంటనే ఘటనస్థలికి చేరుకున్నాం డెడ్ బాడీని పోస్టుమార్టం నిమిత్తం తరలించాము. డెడ్ బాడీని మహిళా డెడ్ బాడీగా గుర్తించాం. ఎక్కడో హత్య చేసి కిస్మత్ పురలో పడవేసినట్టుగా అనుమానిస్తున్నాం. డెడ్ బాడీ కుళ్ళిన స్థితిలో ఉంది. హత్య జరిగి రెండు మూడు రోజులు అయి ఉండవచ్చు. మృతురాలి వయసు 25 నుంచి 30 సంవత్సరా లలోపు ఉంటుందని భావిస్తున్నాం. డెడ్ బాడీ దొరికిన ప్రాం తానికి సమీపంలో సీసీ కెమెరాలు ఉన్నాయి వెరిఫై చేస్తున్నాం. మహిళపై అత్యాచారం చేసి హత్య చేసినట్టు అనుమానిస్తున్నాం. స్టేషన్లో ఉన్న మిస్సింగ్ కేసులను పరిశీలిస్తున్నాం. సమీప పోలీస్ స్టేషన్లలో ఏవైనా మిస్సింగ్ కేసులు ఉన్నాయా అని కూడా విచారిస్తాం. ఘటనా స్థలంలో క్లూస్, అలానే ఫింగర్ ప్రింట్స్ సేకరిస్తున్నాం. మృతురాలు ఎవరు.. ఆమెను హత్య చేసింది అన్నది ఎవరు? అన్నది త్వరలోనే తేలుస్తామని వెల్లడించారు.రేప్ అండ్ మర్డర్..?మృత దేహంపై బట్టలు లేకపోవడంతో రేప్ అండ్ మర్డర్‌గా పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఘటన స్థలానికి చేరుకున్న రాజేంద్రనగర్ పోలీసులు, క్లూస్ టీమ్ బృందాలు పలు ఆధారాలు స్వేకరిస్తున్నాయి. కిస్మత్ పూర్ బ్రిడ్జి కిందకి మహిళలను తీసుకొని వెళ్ళి అత్యాచారం చేసి ఆపై హత్య చేసినట్లు అనుమానిస్తున్న పోలీసులు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న రాజేంద్రనగర్ పోలీసులు.. స్థానిక పరిసరాల్లో సీసీ ఫుటేజ్ పరిశీలిస్తున్నారు.

# ఇకపై యేటా డీఎస్సీ నియామకాలకు నోటిఫికేషన్ జారీ

**అమరావతి, సెప్టెంబర్ 16:** రాష్ట్రంలో కూటమి సర్కార్ ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో మెగా డీఎస్సీని విజయవంతంగా నెరవేర్చింది. మొత్తం 16,347 ఉపాధ్యాయ పోస్టులకు సంబంధించిన నియమక ప్రక్రియ ఎట్టకేలకు పూర్తయ్యింది. ఇందులో 15,941 పోస్టులు భర్తీకాగా.. 406 మిగులు పోస్టులు ఉన్నాయి. ఇందుకు సంబంధించి తుది మెరిట్ జాబితాను కూడా తాజాగా విద్యాశాఖ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి ఈ జాబితాను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.తాజాగా దీనిపై మంత్రి లోకేశ్ స్పందిస్తూ.. ఇకపై ఏటా డీఎస్సీ నిర్వహిస్తామన్నారు. డీఎస్సీలో పోస్టులు పొందలేకపోయిన వారు నిరుత్సాహపడొద్దని, ఇచ్చిన హామీ ప్రకారం ఏటా డీఎస్సీ నిర్వహిస్తామని తెలిపారు. అభ్యర్థులు పట్టుదలతో సిద్ధంకావాలని, అవకాశం తప్పకుండా వస్తుందని అన్నారు. ఇక తుది జాబితాలో చోటు సంపాదించుకున్న అభ్యర్థులకు మంత్రి లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు. మీరంతా చిన్నారుల మేధస్సును తీర్చిదిద్దుతూ.. విద్యావ్యవస్థను బలోపేతం చేయాలని, మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్‌ను ప్రతి తరగతి గదికీ చేర్చే



దిశగా ముందుకు సాగబోతున్నారని అన్నారు. డీఎస్సీని 150 రోజుల్లోనే విద్యాశాఖ విజయవంతంగా పూర్తి చేసిందని పేర్కొంటూ లోకేశ్ 'ఎక్స్' ఖాతాలో పోస్టు పెట్టారు.ఇక తాజా డీఎస్సీలో మిగిలిన 406 పోస్టుల్లో ఏయే జిల్లాల్లో ఎక్కడెక్కడ ఎన్ని చొప్పునఖాళీలు ఏర్పడ్డాయో కూడా సర్కార్ వెల్లడించింది. అనంతపురంలో 56 పోస్టులు, చిత్తూరులో 70, తూర్పు గోదావరిలో 4, గుంటూరులో 19, కడపలో 32, కృష్ణాలో 10, కర్నూల్లో 88, నెల్లూరులో16 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ప్రకాశంలో 11, శ్రీకాకుళంలో 8, విశాఖపట్నంలో 5, విజయనగరంలో 5, పశ్చిమ గోదావరిలో 11 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. జోన్ 1లో 5, జోన్2లో 17, జోన్3లో 14, జోన్4లో 19తో మ్మొత్తం 406 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ ఖాళీలను వచ్చే డీఎస్సీలో భర్తీ చేసే అవకాశం ఉంది.

# కిలో ఉల్లి మూడు రూపాయలేనా మీరు సాధించిన రికార్డు ఎవ్వరికీ సాధ్యం కాదుఏపీ సీఎం చంద్రబాబుపై జగన్ ఎద్దేవా

**అమరావతి:** ఉల్లి ధరల భారీ పతనం నేపథ్యంలో ఏపీ సీఎం చంద్రబాబుపై మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మండిపడ్డారు. పంటలకు ధరల పతనంలో మీరు సాధించిన రికార్డులు ఇంకెవ్వరికీ సాధ్యం కావని ఎద్దేవా చేశారు.కర్నూలులో కిలో ఉల్లి మూడు రూపాయలేనా! రూపాయిన్నరకే కిలో టమోటానా! ఇవేం ధరలు? రైతు అనేవాడు బతకొద్దా అని సీఎం చంద్రబాబుపై జగన్ మండిపడ్డారు. కొన్ని వారాలుగా రైతులు లబోదిబోమంటున్నా మీరు కనికరం కూడా చూపడంలేదు కదా? ఒక ముఖ్యమంత్రిగా ఉంటూ రైతులను ఆదుకోవడంలో ఇంత నిరక్ష్యం చూపుతారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక ప్రభుత్వం ఉండికూడా ఏం లాభమని ప్రశ్నించారు. ప్రజలు, రైతులు కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకోని ప్రభుత్వం ఉన్నా లేనట్టేకదా అని అన్నారు.క్వింటా ఉల్లిని రూ. 1200కు కొనుగోలు చేస్తామంటూ మీరు ప్రకటనల మీద ప్రకటనలు చేశారు. కానీ తూతూమంత్రంగా చేసి, అదే కర్నూలు మార్కెట్లో వేలం వేయించారు. ఎవ్వరూ కొనడంలేదు, ఏమీ చేయలేమన్న అభిప్రాయాన్ని కలిగించడానికి మీరు చేసిన ప్రయత్నం కాదా ఇది అని చంద్రబాబును జగన్ నిలదీశారు. ఉల్లికి అసలు ధరే లేకపోతే ఇప్పుడు బిగ్ బాస్కెట్, ఇతరత్రా స్టోర్ లో ఆన్లైన్ లో



నెట్లోకి వెళ్లి చూస్తే స్టోర్‌లో కిలో రూ. 29 నుంచి రూ. 32కు ఎలా అమ్ముతున్నారని ప్రశ్నించారు. రైతు బజార్లో కూడా కిలో రూ. 25లకు తక్కువ అమ్మడం లేదు కదా? మరి రైతులకు ఎందుకు ధర రావడం లేదని నిలదీశారు. ఇది మీ తప్పు కాదా చంద్రబాబుగారూ అని ప్రశ్నిం చారు.గారూ పంటలకు ధరల పతనంలో మీరు సాధించిన రికార్డులు ఇంకెవ్వరికీ సాధ్యం కావు. కర్నూలులో కిలో ఉల్లి మూడు రూపాయలేనా! రూపాయిన్నరకే కిలో టమోటానా! ఇవేం ధరలు? రైతు అనేవాడు బతకొద్దా? కొన్ని వారాలుగా రైతులు లబోదిబో మంటున్నా మీరు కనికరం కూడా చూపడంలేదు కదా? ఒక ముఖ్యమంత్రిగా ఉంటూ%ౌ%ఇంత జరుగుతున్నా రైతులను ఆదుకోవడానికి మీరు కనీసం దృష్టిపెట్టకపోడం అన్యాయమని మండిపడ్డారు. అటు టమోటా ధరలు కూడా దారుణంగా పడిపోయినా పట్టించుకోవడం లేదన్నారు. కొనేవారు లేక పంటలను రోడ్డుమీదే పారబోస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు గారూ..తక్షణం రైతుల పంటలను కొనుగోలుచేసి వారికి అండగా నిలబడి మానవత్వాన్ని చూపాలని డిమాండ్ చేశారు.

# టీటీడీపై తప్పుడు ప్రచారం చేస్తే కఠిన చర్యలు: చైర్మన్ బీఆర్ నాయుడు

తిరుమల, సెప్టెంబర్ 16: తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)పై తప్పుడు ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆ ధార్మిక సంస్థ చైర్మన్ బీఆర్ నాయుడు హెచ్చరించారు. ఇకపై అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. వారిపై క్రిమినల్ కేసులు పెడతామని తెలిపారు. ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పాలక మండలి సమావేశంలో తీర్మానం చేశామన్నారు.మంగళవారం టీటీడీ పాలక మండలి సమావేశమైంది. ఈ సమావేశం ముగిసిన అనంతరం చైర్మన్ బీఆర్ నాయుడు మాట్లాడుతూ.. బ్రహ్మోత్సవాల వేళ.. వాహన సేవను తిలకించెందుకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ పాలక మండలి నియమించిన తర్వాత జరుగుతున్న మొదటి బ్రహ్మోత్సవమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.ఈ ఏడాది ఈ బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తామని ప్రకటించారు. సెప్టెంబర్ 24వ తేదీ సాయంత్రం సీఎం చంద్రబాబు నాయుడు వారికీ పట్టు వస్త్రాలు సమర్పిస్తారన్నారు. అదే రోజు.. 2026 క్యాలెండరు, డైరీలను ఆయన ఆవిష్కరిస్తారని చెప్పారు. ఇక సెప్టెంబర్ 25వ తేదీ ఉదయం యాత్రి సముదాయాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభిస్తారని తెలిపారు.ఇక ఇస్రో సౌజన్యంతో క్రౌడ్



మేనేజ్‌మెంట్‌పై నిరంతరం పర్యవేక్షిస్తామన్నారు. అలాగే తిరుమలలో విద్యుత్, పుష్పాలంకరణను అత్యంత సుందరంగా చేపడుతున్నట్లు వివరించారు. గరుడ సేవ రోజు.. మూడు నుంచి నాలుగు లక్షల మంది భక్తులు తిరుమలకు వస్తారని అంచనా వేస్తున్నామన్నారు.ఈ బ్రహ్మోత్సవాలకు ఐదు వేల మంది సిబ్బందితో భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. బ్రహ్మోత్సవాలు జరిగే 10 రోజులు.. సిపార్సు లేఖలను అనుమతించబోమ న్నారు. ఆ రోజుల్లో ఈ లేఖలను రద్దు చేశామని చెప్పారు. దాదాపు 8 లక్షల లడ్డూలు బఫర్ స్టాక్‌గా పెట్టుకున్నామన్నారు. తిరుపతిలో అదనం గా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతోపాటు ఎల్‌ఈడి స్క్రీన్‌లను సైతం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది జరిగే బ్రహ్మోత్సవాలకు కనివిని ఎరుగని రీతిలో ఏర్పాట్లు చేస్తున్నామ న్నారు.ఇక శ్రీవారి మెట్టు దారిలో 24 గంటలు భక్తులను అనుమతిస్తామని స్పష్టం చేశారు. ముంబాయికీ చెందిన వారితో శ్రీవారి బ్రహ్మో త్సవాలను చిత్రికరిస్తామన్నారు. శ్రీవాణి ట్రస్టు నిధులతో కర్ణాటకలో 7ఎకరాల్లో శ్రీవారి ఆలయ నిర్మాణం చేపడుతున్నట్లు వివరించారు. అనంతవరంలోని శ్రీవారి ఆలయంలో రూ. 7.2 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. సీఎం చంద్రబాబు ఆదేశాలు మేరకు దళిత వాడల్లో రూ. 10 నుంచి రూ. 20 లక్షల నిధులతో 1000 ఆలయాలు నిర్మాణానికి ఆమోదం తెలిపినట్లు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు.

# పిచ్చి పిచ్చి ప్రేలాపనలు చేస్తే ఊరుకునేది లేదు.

**విజయవాడ:** టీడీపీ సీనియర్ నేత బుద్ధా వెంకన్న వైసీపీ నేతలపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ నాయకులు పచ్చి మోసగాళ్ళని, కాబట్టే ప్రజలు వారిని 11 సీట్లకే పరిమితం చేశారని విమర్శలు గుప్పించారు. అమరావతి, విజయవాడపై పిచ్చి పిచ్చి ప్రేలాపనలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. పేర్ని నాని, తన భార్య పేరు మీద బియ్యం నొక్కేసారని, రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు దేవాలయాల భూమి ఆక్రమించుకొని దోపిడీ చేశారని మండిపడ్డారు. ఈ విషయంపై పేర్ని నాని ఎందుకు మాట్లాడటం లేదని బుద్ధా వెంకన్న ప్రశ్నించారు.నీ మూడు సింహాలు ఎక్కడ?విజయవాడ ఉత్సవాల కోసం గొల్లపూడిలో స్థలం లీజుకు తీసుకున్నామని, అది అందరికీ తెలిసిన విషయమేనని టీడీపీ నేత బుద్ధా వెంకన్న స్పష్టం చేశారు. వెల్లంపల్లి శ్రీనివాస్‌ను ఎద్దేవా చేస్తూ 'నీ మూడు సింహాలు ఎక్కడ?.. నీ జాతకం రెడ్ బుక్‌లో రాసి ఉంది' అని విరుచుకుపడ్డారు. దేవినేని అవినాష్ కబ్జాల జాతకం అందరికీ



తెలిసిన విషయమేనని ఆయన వ్యాఖ్యానించారు. కుట్రలు చేస్తున్నారుఈ ఉత్సవాలను చెడగొట్టేం దుకే దేవినేని అవినాష్, పేర్ని నాని, వెల్లంపల్లి శ్రీను కుట్రలు చేస్తున్నారని పేర్కొన్నారు. రాజకీయాలను అడ్డంపెట్టుకొని పేర్ని నాని దోచుకున్నారని, పార్టీ నేతలతో కలిసి ఉత్సవాలపై విషయం చిమ్ముతున్నారని బుద్ధ వెంకన్న మండిపడ్డారు.స్ట్రాంగ్ వార్నింగ్ అమరావతి రాజధానిపై వైసీపీ నేతలు రోజుకో మాట మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. అమరావతి, గుంటూరు, విజయవాడ కలిపి రాజధాని చేస్తున్నామన్నారు. ఇకపై 30 ఏళ్ల పాటు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంటుందని జోస్యం చెప్పారు. అమరావతి, విజయవాడపై ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే ప్రజలు ఊరుకోరని బుద్ధా వెంకన్న వైసీపీ నేతలను హెచ్చరించారు.

# శాసన మండలి చైర్మన్ తరపు న్యాయవాదికి హైకోర్టు షాక్

**అమరావతి, సెప్టెంబర్ 16:** ఎమ్మెల్సీ జయమంగళ వెంకట రమణ రాజీనామా ఆమోదించాలంటూ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ నేపథ్యంలో శాసన మండలి చైర్మన్ తరపు న్యాయవాదికి మంగళవారం ఏపీ హైకోర్టు షాక్ ఇచ్చింది. పిటిషన్‌కు కౌంటర్ దాఖలు చేసేందుకు సమయం ఇవ్వాలంటే అందుకు ఖర్చుల కింద రూ. 10 చెల్లించాలంటూ సదరు న్యాయవాదిని ఈ కేసు విచారిస్తున్న జస్టిస్ రామకృష్ణ ప్రసాద్ ఆదేశించారు. బుధవారం సాయంత్రం 5 గంటల లోపు లీగల్ సర్వీస్ అథారిటీకి ఈ నగదు చెల్లింపులు జరగాలంటూ శాసన మండలి చైర్మన్ తరపు న్యాయవాదికి స్పష్టం చేశారు ఇంతకీ ఏం జరిగిందంటే. .జయమంగళవెంకట రమణ..తొలుత టీడీపీ తరపున ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అయితే 2019 ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి వచ్చింది. దీంతో ఆయన ఆ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆ కొద్ది నెలలకు ఆయనకు ఎమ్మెల్సీ పదవి కేటాయించి.. శాసన మండలికి పంపారు. అనంతరం తనకు విలువ ఇవ్వడం



లేదంటూ 2024, నవంబర్‌లో తన ఎమ్మెల్సీ పదవితోపాటు వైసీపీకి ఆయన రాజీనామా చేశారు. ఆ లేఖను శాసన మండలి చైర్మన్ కె. మోషేజ్ రాజుకు స్వయంగా అందజేశారు. కానీ ఆ లేఖను చైర్మన్ ఆమోదించ లేదు.ఈ నేపథ్యంలో తన రాజీమానా లేఖను ఆమోదించేలా శాసన మండలి చైర్మన్‌ను ఆదేశించాలంటూ జయమంగళ వెంకట రమణ ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో తమకు కొంత సమయం ఇవ్వాలంటూ శాసన మండలి చైర్మన్ తరఫు న్యాయవాది కోర్టుకు కోరారు. ఇప్పటికే చాలా సమయం ఇచ్చామని.. మరింత సమయం అంటే ఎలా అంటూ జస్టిస్ రామకృష్ణ ప్రసాద్ తీవ్ర అసహనం వ్యక్తంచేశారు. మరింత సమయం అంటే.. ఖర్చుల కింద రూ. 10 వేలు చెల్లించాలంటూ సదరు న్యాయమూర్తిని ఆదేశించారు. ఈ కేసు తదుపరి విచారణను శుక్రవారానికి వాయిదా వేశారు.

# అసత్య ప్రచారాలపై టీటీడీ కన్నెర్ర

**తిరుపతి:** వైసీపీ నాయకులు కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి టీటీడీపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యుడు ఎంఎస్ రాజు మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన ఇవాళ(మంగళవారం) మీడియాతో మాట్లాడారు. వైసీపీ సోషియల్ మీడియాలో కూడా టీటీడీపై నిరాధార వార్తలతో ఫేక్ ప్రచారం చేస్తూ బురద జల్లుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.



టీటీడీపై అసత్య ప్రచారాలు చేసే వారీపై కఠిన చర్యలు తీసుకునేలా ఈ పాలకమండలి సమావేశంలో కీలక నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి చేసే ఫేక్ ప్రచారాని భక్తులు నమ్మొద్దని సూచించారు. కరుణాకర్ రెడ్డి అసలు హిందూవే కాదని ఎంఎస్ రాజు ఘాటు వ్యాఖ్యలు చేశారు.కరుణాకర్ రెడ్డి తిరుమల రాజకీయ నిరుద్యోగి : భానుప్రకాష్ రెడ్డితిరుమల రాజకీయ నిరుద్యోగి భూమన కరుణాకర్ రెడ్డి నిత్యం టీటీడీపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని టీటీడీ పాలకమండలి సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి ఆరోపించారు. తిరుమల పవిత్రత దెబ్బతినేలా ప్రతిరోజు అసత్యపు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అలిపిరి వద్ద శిల్పకళ క్వార్టర్స్ ఉందని తెలిపారు. టీటీడీకి.. శిల్పకళ క్వార్టర్స్‌కు సంబంధం లేదని స్పష్టం చేశారు. బెంగుళూరుకు చెందిన భక్తుడు శనేశ్వర్ విగ్రహాని ఆర్డర్ ఇచ్చాడని గుర్తు చేశారు.చివరికీ ఆ భక్తుడు విగ్రహాని తీసుకోలేదని పేర్కొన్నారు. కరుణాకర్ రెడ్డికి మహావిష్ణువుకు.. శనేశ్వర్ విగ్రహానికీ తేడా తెలియ్యడం లేదని ఎద్దేవా చేశారు. వైసీపీ హయాంలో కూడా విగ్రహం అక్కడే ఉందని తెలిపారు. పథకం ప్రకారమే కరుణాకర్ రెడ్డి టీటీడీపై అసత్యపు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేటి బోర్డు సమావేశంలో టీటీడీపై అసత్యపు ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అసత్యపు ప్రచారం చేసిన కరుణాకర్ రెడ్డి.. భక్తులందరికీ క్షమాపణలు చెప్పాలని భాను ప్రకాష్ రెడ్డి డిమాండ్ చేశారు.

# ఈ గూగుల్ యాప్ అస్సలు వాడకండి

**విజయవాడ:** ఓ గూగుల్ యాప్‌ను అస్సలు వాడొద్దంటూ విజయవాడ పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. ఎన్టీఆర్ కమిషనరేట్ పరిధిలోని ప్రజలకు ఈ మేరకు ఒక పోస్టర్‌ను సైతం విడుదల చేశారు. సదరు యాప్ లేదా లింక్స్ కానీ ఉపయోగించి ఫొటోలు, వీడియోలు షేర్ చేసి ఇబ్బందుల్లో పడొద్దంటూ ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.గూగుల్ జెమినీ ఇటీవల తీసుకొచ్చిన ఏఐ టూల్ 'నానో



బనానా'. ఈ టూల్ ద్వారా చాలా మంది తమ ఫొటోలను, వీడియోలను షేర్ చేసి వాటిని కావాల్సిన నమూనాల్లో తయారు చేసుకోవచ్చు. ఈ టూల్ ద్వారా జనరేట్ చేసిన వీడియోలు, ఫొటోలు ప్రస్తుతం నెట్టింట్లో తెగ వైరల్ అవుతున్నాయి. ఒకరిని చూసి మరొకరు ఈ ఏఐ టూల్ వాడి తమకు నచ్చిన ఫొటోలను, వీడియోలను షేర్ చేసి కొత్తగా జనరేట్ చేసుకుంటున్నారు. అయితే, ఇదే పేరుతో మోసాలు కూడా ఎక్కువగా జరుగుతున్నాయని పోలీసులు హెచ్చరిస్తున్నారు. నానో బనానా యాప్ అస్సలు వాడొద్దంటూ హెచ్చరికలు చేస్తున్నారు. సోషల్ మీడియాలో నానో బనానా పేరుతో సైబర్ నేరగాళ్లు లింక్స్ షేర్ చేసి డబ్బు కాజేస్తున్నారని, అలాంటి లింక్స్, యాప్ లోకి వెళ్లి ఫొటోలు, వీడియోలు షేర్ చేయొద్దని హెచ్చరికలు జారీ చేశారు.ఈ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెబుతున్నారు. అనుమానాస్పద లింకులు, గూగుల్ ప్లే స్టోర్ కాని ఇతర వనరుల నుంచి వచ్చిన యాప్‌లను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇన్‌స్టాల్ చేయొద్దని సూచిస్తున్నారు. ఇప్పటికే ఎవరైనా మోసపోయి ఉంటే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేయవచ్చు లేదా

# వైఎస్ వివేకా హత్య కేసుపై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం.

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16:** కాంగ్రెస్ మాజీ ఎంపీ, దివంగత నాయకుడు వైఎస్ వివేకా హత్య కేసు విచారణపై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. సీబీఐ దర్యాప్తు కొనసాగించే విషయంలో ట్రయల్ కోర్టులో తాజాగా మరో పిటిషన్ దాఖలు చేయాలని సునీతకు సుప్రీం ధర్మాసనం సూచించింది. రెండు వారాల్లో పిటిషన్ దాఖలు చేసేందుకు సుప్రీంకోర్టు అనుమతించింది. పిటిషన్ దాఖలు చేసిన ఎనిమిది వారాల్లో నిర్ణయం ప్రకటించాలని



ట్రయల్ కోర్టును ఆదేశించింది జస్టిస్ ఎంఎం సుందరేష్ ధర్మాసనం. మెరిట్స్ ఆధారంగా నిర్ణయం తీసుకోవాలని ట్రయల్ కోర్టును ధర్మాసనం ఆదేశించింది. సీబీఐ తదుపరి దర్యాప్తు కొనసాగించే విషయంలో ట్రయల్ కోర్టు నిర్ణయం వెలువడే వరకు అన్ని బెయిల్ రద్దు పిటిషన్లపై విచారణ వాయిదా వేసింది సుప్రీంకోర్టు.మంగళవారం నాడు వివేకానంద రెడ్డి హత్య కేసుపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఈ విచారణ సందర్భంగా తదుపరి దర్యాప్తు కొనసాగించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని కోర్టుకు సీబీఐ తెలిపింది. పిటిషనర్ ఈ కేసులో ఇంకా దర్యాప్తు చేయాలని కోరుతున్నారని.. అందుకు కోర్టు తగిన ఆదేశాలిస్తే తాము దర్యాప్తు కొనసాగిస్తామని సీబీఐ పేర్కొంది. సీబీఐ అభిప్రాయాన్ని అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు కోర్టుకు తెలిపారు.

# అలిపిరి పాదాల వద్ద పడేసిన శ్రీమహావిష్ణువు విగ్రహం



**తిరుమల:** పుణ్యక్షేత్రంలో ఘోర అపచారం జరిగిందని టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ఆరోపించారు. తిరుమల కొండకు భక్తులు కాలినడకన వెళ్లే అలిపిరి పాదాల వద్ద శ్రీమహావిష్ణువు విగ్రహాన్ని టీటీడీ నిర్లక్ష్యంగా పడేసిందని పేర్కొన్నారు. మలమూత్రాలు, మద్యం బాటిళ్ల సమీపంలో నిర్లక్ష్యంగా శ్రీ మహావిష్ణువు విగ్రహాన్ని పడేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.హైందవ ధర్మాన్ని తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని భూమన కరుణాకర్ రెడ్డి మండిపడ్డారు. ఈ విగ్రహాన్ని చూస్తుంటే కన్నీళ్లు వస్తున్నాయని తెలిపారు. హిందూ దేవుళ్ల విగ్రహాల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. అలిపిరి ఓల్డ్ చెక్ పాయింట్ కారు పార్కింగ్ వద్ద విగ్రహాన్ని నిర్లక్ష్యంగా పడేశారని మం డిపడ్డారు. దీనికి నైతిక బాధ్యత వహిస్తూ టీటీడీ చైర్మన్, పాలకమండలి తక్షణమే రాజీనామా చ లని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే స్పందించాలన్నారు. హిం దుత్వ సంఘాలు, మఠాధిపతులు మేల్కోవాలన్నారు. ఈ మేరకు ఆయన ఒక వీడియోను రిలీజ్ చేశారు

# రాజకీయాల్లోకి సీఎం సిద్దరామయ్య మనవడు

**– వరుణ నుంచి బరిలోకి ధవన్**
**– పట్టుబడుతున్నఅభిమానులు**



**బెంగళూరు:** రాజకీయాలలోకి వారసులు రావడం కొత్తేమి కాదు. అయితే వారసత్వ రాజకీయాలకు వ్యతిరేకంగా మాట్లాడే సీఎం సిద్ధరామయ్యమరో వారసుడు రాజకీయాలలోకి వచ్చేందుకు సిద్ధమవుతున్నట్లు చర్చలు జోరందుకున్నాయి. ఇప్పటికే సిద్ధరామయ్య కుమారుడు డాక్టర్ యతీంద్ర వరుణ నుంచి ఓసారి ఎమ్మెల్యేగా కొనసాగి, ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉన్నారు. అయితే సీఎం మనవడు ధవన్ రాకేశ్‌రాజకీయాల్లోకి తీసుకొచ్చే ఆలోచన ఉన్నట్లు తెలుస్తోంది.సిద్ధరామయ్య రాజకీయ వారసుడిగా పెద్ద కుమారుడు రాకేశ్‌ను రాజకీయాల్లోకి తీసుకురావాలని ప్రయత్నించారు. అయితే రాకేశ్ అకాలమరణం చెందిన విషయం తెలిసిందే. ఆ తర్వాతనే యతీంద్రను రాజకీయాల్లోకి తీసుకొచ్చారు. సిద్దరామయ్య మరోసారి పోటీ చేసే ఆలోచనలో లేనట్లు తెలుస్తోంది. గత ఎన్నికల వేళ వరుణ నియోజకవర్గంలో ఇవే చివరి ఎన్నికలని ప్రకటించారు. నామినేషన్ సమయంలోనూ ధవన్ రాజకీయాల్లోకి వస్తారని ప్రస్తావించిన విషయం కూడా ఉంది. మారుతున్న రాజకీయాలలో రిటైర్డు అయ్యేది లేదని ఇటీవలే ప్రకటించారు.ప్రస్తుతం ప్రాతినిధ్యం వహిస్తున్న వరుణ నుంచి మనవడు ధవన్‌ను పోటీ చేయించాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. వరుణలో అంబేడ్కర్ విగ్రహావిష్కరణలో రాకేశ్‌ను కాంగ్రెస్ నాయకులు స్మరించారు. ఇదే సందర్భంలోనే పలువురు నాయకులు ధవన్‌ను రాజకీయాలలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఇలా ధవన్ రాజకీయ ప్రవేశానికి అడుగులు పడుతునట్లు తెలుస్తోంది. అదే జరిగితే మరో కుటుంబం నుంచి వారసుడు రాజకీయాల్లోకి ప్రవేశించే అవకాశం ఉంది.

# రాజకీయాల్లోకి ఎవరొచ్చినా వారికి డీఎంకే టార్గెట్



**చెన్నై:** కొత్తగా రాజకీయాల్లోకి ఎవరొచ్చినా ప్రజలకు తాము చేయబోయే సత్కార్యాలను గురించి చెప్పకుండా డీఎంకే(ని అదే పనిగా తిట్టడమే ఆనవాయితీగా మారిందని ఎంపీ కనిమొళి ఆవేదన వ్యక్తం చేశారు. డీఎంకే వ్యవస్థాపకుడు అన్నాదురై జయంతి సందర్భంగా కన్నియాకుమారి( రౌండ్‌తాణా జంక్షన్ వద్దనున్న విగ్రహానికి ఆమె పూలమాల వేసి నివాళు లర్పించారు.ఆ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. రాజకీయ ప్రవేశం చేసేవారంతా డీఎంకేపై విమర్శలు చేస్తేనే తమ పార్టీకి గుర్తింపు లభిస్తుందని భావించడం పరిపాటిగా మారిందన్నారు. ఏడు దశబ్దాలకు పైగా ప్రజలతో మమేకమైన డీఎంకేని దూషించే అర్హత తమకు ఏ మాత్రం లేదని తెలిసి కూడా కొత్త పార్టీల నేతలు దూషిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి మనో తంగరాజ్, కన్నియాకుమారి మేయర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్ దాడితో మసూద్ అజార్ కుటుంబం ముక్కలైంది



**ఇస్లామాబాద్:** పెహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో భారత మిలిటరీ ఆపరేషన్ సింధూర్ చేపట్టిన విషయం తెలిసిందే. పాక్‌లో ఉన్న ఉగ్ర స్థావరాలను ఆ దాడితో ధ్వంసం చేశారు. అయితే ఆ భీకర దాడిలో ఉగ్రవాది మసూద్ అజార్‌కు చెందిన కుటుంబం ముక్కలైపోయిందని జైషే మొహమ్మద్ కమాండర్ మసూద్ ఇల్యాస్ కశ్మీరీ అంగీకరించాడు. బహవల్‌పూర్‌లో ఉన్న మసూద్ అజార్ ఇంటిని ఆపరేషన్ సింధూర్‌లో భాగంగా పేల్చి వేశారు.జైషే కమాండర్ మసూద్ ఇల్యాస్ కశ్మీరీ ప్రసంగిస్తున్న వీడియో ఒకటి ప్రస్తుతం ఇంటర్నెట్‌లో వైరల్ అవుతోంది. భారతీయ ఆర్మీ ఎలా తమ స్థావరంపై దాడి చేసిందన్న విషయాన్ని ఆ వీడియో ప్రసంగంలో అతను వెల్లడించాడు. ఉగ్రవాదం బాటలో ముందుకు వెళ్లామని, ఢిల్లీ.. కాబూల్.. కాందహార్‌లో పోరాడామని, ఈ దేశ సరిహద్దులను రక్షించుకున్నామని, సర్వస్వం త్యాగం చేశామన్నాడు.కానీ మే 7వ తేదీన భారత బలగాలు చేసిన దాడిలో మౌలానా మసూద్ అజార్ కుటుంబం ముక్కలైపోయిందని జైషే కమాండర్ కశ్మీరీ తన ప్రసంగంలో పేర్కొన్నాడు. ఉర్దూ భాషలో అతను మాట్లాడాడు. అతను ప్రసంగిస్తున్న సమయంలో అతని వెనుక గన్నుల పట్టుకుని సెక్యూర్టీ సిబ్బంది ఉన్నారు. పెహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది భారతీయ పౌరులు ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో ఆపరేషన్ సింధూర్ చేపట్టారు. పాక్‌లో ఉన్న జైషే మహమ్మద్, లష్కరే తోయిబా ఉగ్ర స్థావరాలను టార్గెట్ చేశారు. బహవ ల్‌పూర్, కోట్లి, మురిదికేతో పాటు మొత్తం 9 స్థావరాలను పేల్చి వేశారు. పాక్‌లో 12వ అతిపెద్ద నగరం బహవల్‌పుర్ . జైషే ఉగ్ర సంస్థ కార్యకలాపాలకు ఆ ప్రాంతం కీలకంగా నిలిచింది. లాహోర్‌కు 400 కిలోమీటర్ల దూరంలో ఆ పట్టణం ఉన్నది. జైషే ప్రధాన కార్యాలయం జామియా మజీద్ సుభాన్ అల్లా అక్క డే ఉన్నది. దీన్నే ఉస్మాన్ అలీ క్యాంపస్ అని కూడా పిలుస్తారు.

# హిమాచల్‌ను మరోసారి ముంచెత్తిన భారీ వర్షాలు



**హిమాచల్ ప్రదేశ్ :** మరోసారి భారీ వర్షాలు కురుస్తున్నాయి. రాజధాని సిమ్లా, మండి సహా పలు ప్రాంతాల్లో కుండపోత వర్షం కురిసింది. ఈ వర్షానికి వరదలు సంభవించాయి. రాజధాని సిమ్లా, సమీప ప్రాంతాల్లో ఎక్కడికక్కడ కొండచరియలు విరిగిపడ్డాయి. మండి జిల్లాలోని ఓ బస్ డిపోను వరద ముంచెత్తింది. ఈ వర్షాలకు ప్రధాన రహదారులు, కాలనీలు నీట మునిగాయి. అనేక ఇళ్లు నేలకూలాయి. జనజీవనం స్తంభించిపోయింది.మండిలో సోమవారం రాత్రి 11 గంటల ప్రాంతంలో వర్షం ప్రారంభమైంది. తెల్లవారుజామున 1 గంట సమయానికి వర్షం తీవ్రత పెరిగింది. దీంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఇళ్ల నుంచి బయటకు వచ్చి సురక్షిత ప్రాంతాల్లో తలదాచుకున్నారు. సౌలి ఖాద్ నది పొంగిపొర్లుతోంది. ధరంపూర్ సబ్ డివిజన్‌లోని బస్ డిపో పూర్తిగా నీట మునిగింది. దీంతో అనేక బస్సులు నీట మునిగాయి. బస్టాండ్ సమీపంలో ఉన్న కార్లు, ద్విచక్ర వాహనాలు కొట్టుకుపోయాయి. అనేక ఇళ్లు నీట మునిగాయి. అప్రమత్తమైన అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. వరద ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఇప్పటి వరకూ ఎలాంటి మరణాలూ సంభవించలేదని అధికారులు తెలిపారు.

# ఉత్తరాఖండ్‌లో ముంచెత్తిన వరదలు- 8 మంది కార్మికులు మృతి!



**ఉత్తరాఖండ్** డెహ్రాడూన్‌లో మేఘవిస్ఫోటనం సంభవించింది. సహస్రధారలో పోటెత్తిన మెరుపువరదల్లో పలువురు గల్లంతయ్యారు. వరదతో పాటు వచ్చిన బురద, ఇతర శిథిలాల తాకిడికి అనేక ఇళ్లు, దుకాణాలు, హోటళ్లు దెబ్బతినగా, వాహనాలు నీటిలో కొట్టుకుపోయాయి. సహాయకచర్యలు చేపట్టిన ఎన్డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు, ప్రభావిత ప్రాంతాల ప్రజల్ని సురక్షిత ప్రాంతాలకు తరలించాయి. విద్యాసంస్థలకు సెలవులు డెహ్రాడూన్‌లో విద్యాసంస్థలకు ప్రభుత్వం సెలవు ప్రకటించింది. తపోవన్ ప్రాంతంలో నివాసాలు జలమయమయ్యాయి. వరదనీరు భారీగా చేరడంతో జిల్లాలోని తమ్సా, టన్స్, సాంగ్ నదులు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. మాల్‌దేవతా ప్రాంతంలో ఓ వంతెన కొట్టుకుపోయింది. ముస్సోరీలో కూడా భారీగా నష్టం వాటిల్లినట్లు తెలిసింది. రిషికేశ్‌లో చంద్రభాగానది ప్రమాదకర స్థితిలో ప్రవహిస్తోంది. నదీ ప్రవాహంలో చిక్కుకున్న ముగ్గురిని ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది రక్షించారు.కార్మికుల మృతిప్రేమ్‌నగర్ ప్రాంతంలో మైనింగ్ పనులు చేస్తుండగా, అకస్మాత్తుగా వరద ప్రవాహం రావడంతో అందులో అనేక మంది కార్మికులు చిక్కుకున్నారు. అందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. ట్రక్కుపైన ఉన్న కార్మికులు ఒడ్డున ఉన్న ప్రజలను రక్షించమని వేడుకుంటున్నట్లు వీడియోలో కనిపిస్తుంది. కొన్ని సెకన్ల తర్వాత ట్రాలీని కొట్టుకుపోయి బోల్తా పడింది. దీంతో ఎనిమిది కార్మికులు చనిపోయినట్లు భావిస్తున్నారు అధికారులు. వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారునీట మునిగిన తపకేశ్వర్ ఆలయంఅదే సమయంలో భారీ వర్షాలకు తమ్సా ఉప్పొంగి ప్రవహించడంతో ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ఒకటైన తపకేశ్వర్ మహాదేవ్ ఆలయం నీట మునిగింది. ఆలయ ప్రాంగణంలోకి నీరు ప్రవేశించి హనుమాన్ విగ్రహం వరకు చేరింది. అయినప్పటికీ గర్భగుడి సురక్షితంగా ఉందని ఆలయ పూజారి ఆచార్య బిపిన్ జోషి వెల్లడించారు. ఉదయం నుంచి నది భారీగా ప్రవహించడం ప్రారంభించిందని, ఆలయ ప్రాంగణం మొత్తం మునిగిపోయిందని అన్నారు."ఉదయం 5 గంటల నుంచి నది భారీగా ప్రవహించడం ప్రారంభించింది. ఆలయ ప్రాంగణం మొత్తం నీట మునిగిపోయింది. ఇలాంటి పరిస్థితి చాలా కాలంగా జరగలేదు. వివిధ ప్రదేశాలలో నష్టాలు సంభవించాయి. ఈ సమయంలో ప్రజలు నదుల దగ్గరకు వెళ్లకుండా ఉండాలి. ఆలయ గర్భగుడి సురక్షితంగా ఉంది. ఇప్పటివరకు ఎటువంటి మానవ నష్టం సంభవించలేదని సమాచారం" అని ఆయన అన్నారు.ధామికి మోదీ ఫోన్అయితే ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాల కారణంగా తలెత్తిన పరిస్థితిపై ఆరా తీయడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామితో ఫోన్‌లో మాట్లాడారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా ఆరా తీశారు. "ఇళ్లు, ప్రభుత్వ ఆస్తులకు చాలా నష్టం జరిగింది. జీవనోపాధి దెబ్బతింది. ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా నాతో మాట్లాడి అన్ని వివరాలను తీసుకున్నారు" అని ధామి తెలిపారు.ఈ సంక్షోభ సమయంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అన్ని విధాలుగా సహాయం చేస్తామని మోదీ హామీ ఇచ్చినట్లు ధామి తెలిపారు. దీంతో కృతజ్ఞతలు చెప్పారు. వారి మార్గదర్శకత్వం, మద్దతు రాష్ట్రంలో సహాయక చర్యలను మరింత వేగవంతం చేస్తుందని పేర్కొన్నారు. ప్రభావిత ప్రాంతాల్లో పరిపాలనా యంత్రాంగం పూర్తిగా చురుగ్గా ఉందని, యుద్ధ ప్రాతిపదికన రక్షణ మరియు సహాయ కార్యకలాపాలు జరుగుతున్నాయని తెలియజేశారు.వరద ప్రభావిత ప్రాంతాలను క్షేత్రస్థాయిలో తనిఖీలు చేశారు. ఏ బాధిత కుటుంబానికి ఎటువంటి ఇబ్బందులు ఎదురుకాకుండా చూసుకోవాలని, సహాయ సామగ్రి, సురక్షితమైన ఆశ్రయం, ఆహారం, నీరు, వైద్య సౌకర్యాలు వెంటనే అందించాలని ఆయన అధికారులను ఆదేశించారు. "రాష్ట్ర ప్రభుత్వం ప్రతి బాధిత కుటుంబానికి అండగా నిలుస్తుంది. పరిపాలన ఇప్పటికే హై అలర్ట్‌లో ఉంది. పోలీసులు, స్థానిక అధికారులు క్షేత్రస్థాయిలో అవిశ్రాంతంగా పనిచేస్తున్నారు" అని ధామి తెలిపారు.

# ప్రారంభించిన రెండేళ్లలోపే అయోధ్య విమానాశ్రయంలో లీకేజీ



**అయోధ్య:** దేశంలోని విమానాశ్రయాల్లో నాసిరకం నిర్మాణాలపై ఆందోళన వ్యక్తమవుతున్నాయి. గతేడాది వర్షాకాల సమయంలో దేశవ్యాప్తంగా పలు విమానాశ్రయాల్లో ప్రమాదాలు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. దేశ రాజధాని ఢిల్లీ ఎయిర్‌పోర్టుతో సహా బీజేపీ పాలిత రాష్ట్రాలైన మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్, గుజరాత్‌లోని రాజ్‌కోట్, యూపీలోని లక్నో విమాశ్రయాల్లో పైకప్పులు కూలడం, వర్షాలకు నీళ్ల లీకేజీ వంటి ఘటనలు జరిగాయి. తాజాగా అయోధ్య ఎయిర్‌పోర్ట్ లో కూడా నీరు లీకవుతోంది సోమవారం అయోధ్య లో భారీ వర్షం కురిసింది. ఈ వర్షానికి అయోధ్య అంతర్జాతీయ విమానాశ్రయ టెర్మినల్ పైకప్పుల నుంచి నీరు లీకైంది. ఇందుకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఈ ఎయిర్‌పోర్ట్‌ను ప్రారంభించి రెండేళ్లు కూడా కాకముందే సమస్య తలెత్తడంపై విమర్శలు వెల్లువెత్తున్నాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ , యూపీ సీఎం యోగి కలల ప్రాజెక్టులో భాగమైన ఈ అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మా ణానికి రూ.1,450 కోట్లు ఖర్చు చేశారు. దీన్ని 2023, డిసెంబర్ 30న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. అప్పట్లో దీన్ని అధునాతన సౌకర్యాలతో, అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించినట్లు తెలిపారు.ఇంత తక్కువ సమయంలో ఇంత మెరుగైన విమానాశ్రయం దేశంలో ఎక్కడా నిర్మించలేదని నిర్మాణ సంస్థలు కూడా పేర్కొన్నాయి. అయోధ్యకు వచ్చే ప్రయాణికులు, భక్తులు ఓ ప్రత్యేకమైన అనుభవాన్ని పొందుతారని కితాబిచ్చారు. అయితే, నిర్మాణం జరిగిన రెండేళ్ల లోనే ఇలా నీరు లీకవడం నిర్మాణ పనుల నాణ్యతపై ప్రశ్నలు వెల్లువెత్తున్నాయి. బీజేపీ ప్రభుత్వంపై విపక్షాల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కేంద్రంలో పదేండ్ల మోదీ ప్రభుత్వ అవినీతి, నిర్లక్ష్యం వల్లే నాసిరకంగా మౌలిక సదుపాయాలు కూలిపోతున్నాయని విపక్షాలు విమర్శిస్తున్నాయి.

# మలూర్ ఎమ్మెల్యే ఎన్నిక చెల్లదు. కర్ణాటక హైకోర్టు సంచలన తీర్పు



**బెంగళూరు:** కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యే కేవై నంజేగౌడ కు హైకోర్టులో చుక్కెదురైంది. మలూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఆయన ఎన్నిక చెల్లదని కర్ణాటక హైకోర్టు మంగళవారంనాడు సంచలన తీర్పునిచ్చింది. తిరిగి ఓట్లు లెక్కించి నాలుగు వారాల్లోగా ఫలితం ప్రకటించాలని భారత ఎన్నికల కమిషన్‌ను ఆదేశించింది.గత అసెంబ్లీ ఎన్నికల్లో నంజేగౌడ గెలుపును బీజేపీ అభ్యర్థి కేఎస్ మంజునాథ్ గౌడ హైకోర్టులో సవాలు చేశారు. కౌంటింగ్ ప్రక్రియలో అవకతవకలు జరిగాయని, ఫలితాన్ని రద్దు చేయాలని ఆయన కోర్టును కోరారు. జస్టిస్ ఆర్.దేవాదాస్ దీనిపై విచారణ జరిపి తాజా తీర్పునిచ్చారు. ఈ సందర్భంగా వీడియో ఫుటేట్‌ను జాగ్రత్త చేశారా లేదా అనే విషయాన్ని ధ్రువీకరించాలని కోలార్ జిల్లా మాజీ ఎన్నికల అధికారి వెంకటరాజును కోర్టు ఆదేశించింది. ఇందుకు సంబంధించిన సర్టిఫికెట్‌ను కోర్టుకు తప్పనిసరిగా సమర్పించాలని పేర్కొంది.గత అసెంబ్లీ ఎన్నికల్లో నంజేగౌడ గెలుపును బీజేపీ అభ్యర్థి కేఎస్ మంజునాథ్ గౌడ హైకోర్టులో సవాలు చేశారు. కౌంటింగ్ ప్రక్రియలో అవకతవకలు నష్టపోయిన ఏ మాత్రం వెసులుబాటు లేదని తెలిపారు. రానున్న పార్లమెంట్ సమావేశాల్లో నూతన విత్తన చట్టాన్ని, అంగీకరించాలని సూచించారు. భారతదేశంలోనే ఎక్కువ ఎకరాల్లో పామాయిల్ సాగుచేసే రాష్ట్రంగా తెలంగాణ ముందంజలో ఉందని ట్యాక్స్‌ను పెంచి భారత రైతులకు ఆయిల్ ఫామ్ కేంద్రంలో అనేక స్కీంలు అమల్లోజరిగాయని, ఫలితాన్ని రద్దు చేయాలని ఆయన కోర్టును కోరారు.కాగా, సుప్రీంకోర్టుకు అప్పీల్ చేసుకునేందుకు అవకాశం ఇవ్వాలని నంజేగౌడ తరఫు న్యాయవాది చేసిన విజ్ఞప్తిని హైకోర్టును అంగీకరించింది. అత్యున్నత న్యాయస్థానానికి అప్పీల్ చేసుకునేందుకు వీలుగా 30 రోజుల పాటు ప్రస్తుతం ఇచ్చిన తీర్పుపై స్టే విధించింది.

# భారత్, అమెరికా వాణిజ్య చర్చలు సుంకాల ఒప్పందం



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత్–అమెరికా వాణిజ్య సంబంధాల గురించి పాజిటివ్‌గా మాట్లాడారు. దీనికి ప్రధాని నరేంద్ర మోదీ కూడా పాజిటివ్ రెస్పాన్స్ ఇచ్చారు.మోదీ ఈ చర్చలు రెండు దేశాల మధ్య అపారమైన అవకాశాలను

**అమెరికా :**భారత్, అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం గురించి ఈరోజు మళ్లీ చర్చలు జరగనున్నాయి. ఈ సారి న్యూఢిల్లీలో మంగళ వారం రోజంతా దీనిపై చర్చ జరగనుంది. అమెరికా భారత వస్తువులపై 50 శాతం దిగుమతి సుంకాలు విధించిన తర్వాత ఈ సమావేశం కీలకంగా మారింది.ఏం జరుగుతోంది?అమెరికా నుంచి బ్రెండన్ లించ్ ఈ చర్చలకు నాయకత్వం వహిస్తున్నారు. ఇతను సౌత్ ఆసియా, సెంట్రల్ ఆసియాలో 15 దేశాలతో అమెరికా వాణిజ్య విధానాలను చూసుకుంటారు. భారత్ తరఫున సీనియర్ కామర్స్ మినిస్ట్రీ అధికారి రాజేష్ అగర్వాల్ పాల్గొంటున్నారు. ఇవి ఆరో రౌండ్ చర్చలు కాదు, కానీ భారత్–అమెరికా మధ్య ఒప్పందం ఎలా కుదుర్చుకోవచ్చో చూడటానికి ఒక ముఖ్యమైన సమావేశమని అగర్వాల్ సోమవారం అన్నారు.గతంలో చర్చలుగతంలో ఇరు దేశాల మధ్య ఐదు రౌండ్‌ల చర్చలు జరిగాయి. ఆరో రౌండ్ ఆగస్ట్ 25–29 మధ్య జరగాల్సి ఉండగా, అమెరికా సుంకాల విధానం కారణంగా అది వాయిదా పడింది. అయితే ఇటీవల తెరవగలవని ఆశాభావం వ్యక్తం చేశారు. గత కొన్ని వారాలుగా ట్రంప్ విధానాల వల్ల కొంత టెన్షన్ నడిచినా, ఇప్పుడు రిలేషన్స్ కాస్త స్మూత్ అవుతున్నాయి. ట్రంప్ రెండోసారి మోదీని పొగడటం, బాండింగ్‌ను స్ట్రాంగ్ చేయాలని చెప్పడం చూస్తే, రెండు దేశాలూ కీలక ఒప్పందం కోసం ఆసక్తిగా ఉన్నాయని అర్థమవుతోంది. ఎందుకు ఈ గొడవ?అమెరికా భారత్ నుంచి వచ్చే వస్తువులపై 50 శాతం సుంకాలు విధించింది. అందులో 25 శాతం సుంకం మనం రష్యా నుంచి కొనే చమురు వల్ల వచ్చింది. ఇది ప్రపంచంలోని ఇతర దేశాల్లో విధించిన అత్యధిక సుంకాల్లో ఒకటి. భారత్ ఈ చర్యను అన్యాయం, అసమంజసమని విమర్శించింది. రష్యా నుంచి చమురు కొనడం వెనుక మన దేశ ఆర్థిక ప్రయోజనాలు

# వామ్మో చావును దగ్గరి నుంచి చూసొచ్చిందిగా



**రాంచి :**ఉత్తరాది రాష్ట్రాల లో గత కొన్ని రోజులుగా ఎడతెరపిలేకుండా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దాంతో వరదలు పోటెత్తి బీభత్సం సృష్టిస్తున్నాయి. జారండ్లో ఎడతెగని వర్షాలవల్ల లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. రాజధాని రాంచి లో కూడా పలు ప్రాంతాల్లో వరదనీరు నిలిచింది. దాంతో ఓ గోడ బాగా నానిపోయి దారిపొంటి నడిచి వెళ్తున్న మహిళ పక్కనే కుప్పకూలింది. ఈ భయానక ఘటన నుంచి ఆమె తృటిలో తప్పించుకుంది.గోడ కూలిన ఆ భయంకరమైన ఘటనకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఆ వీడియోలో ఏముందంటే.. రోడ్డుపై నీరు నిలువడంతో ఓ మహిళ రోడ్డుకు ఒకవైపు గోడను అనుకుని నడుచుకుంటూ వెళ్తోంది. సరిగ్గా అప్పుడే అవతలివైపు ఉన్న గోడ నానిపోయి ఒక్కసారిగా కుప్పకూలింది. సదరు మహిళ మరో రెండుమూడు అంగుళాలు కుడివైపునకు నడిచివుంటే ప్రాణాలు పోయేవే. రెప్పపాటులో ఆమె మృత్యువు తప్పించుకుంది. కింది వీడియోలో ఆ ఘటనకు సంబంధించిన దృశ్యాలు ఉన్నాయి.

## పుట్టింది కేరళలో చదివింది సైబర్ సెక్యూరిటీ

# చివరకు సచిన్ స్ఫూర్తితో క్రికెటర్‌గా

అంతర్జాతీయ క్రికెట్‌లో భారత మూలాలున్న ఆటగాళ్లు చాలామందే. ప్రస్తుతం పలు దేశాల జట్లలోని కనీసం ఒకరో ఇద్దరి ఆటగాళ్ల పూర్వీకులు భారతీయులే అనేది నిజం. తేజ నిడమనూరు, విక్రమ్‌జిత్ సింగ్ (నెదర్లాండ్స్) రచిన్ రవీంద్ర, అజాజ్ పటేల్(న్యూజిలాండ్), మాంటీ పనేసర్( ఇంగ్లండ్ మాజీ స్పిన్నర్), సౌరభ్ నేత్రావల్కర్(యూఎస్ఏ), కేశవ్ మహరాజ్, సెనురన్ ముతుస్వామి (దక్షిణాఫ్రికా), దిల్‌ప్రీత్ బజ్వా (కెనడా)లు అందుకు ఉదాహరణ. ఈ జాబితాలో యూఏఈ ఓపెనర్ అలీషాన్ షరాఫు కూడా ఒకడు. అవును.. ఇతడు పుట్టింది కేరళలో. ఇంతకూ షరాఫు క్రికెట్‌ను కెరీర్‌గా ఎంచుకోవడానికి స్ఫూర్తి ఎవరు.. అతడి ప్లాన్ బీ ఏంటీ.. అనేవి చదవేద్దామా.షరాఫు తల్లిదండ్రులది కేరళలోని తిరువనంతపురం. 2003లోజన్మించిన అతడు చిన్నవయసులోనే యూఏఈకు వలస వెళ్లారు. దాంతో.. షరాఫు అక్కడే పెరిగాడు. క్రికెట్ మీద ఆసక్తి పెంచుకున్న అతడు 15 ఏళ్లకు అండర్ -19 జట్టుకు ఎంపికయ్యాడు. రెండేళ్ల తర్వాత టీ20ల్లో, ఆ మరుసటి ఏడాది వన్డేల్లో అరంగేట్రం చేశాడు. అప్పటినుంచి జట్టులో కొనసాగుతూ అనతికాలంలోనే కీలక ఆటగాడిగా ఎదిగాడు షరాఫు. ఇంటర్నేషనల్ టీ20లో అబుదాబీ నైట్ రైడర్స్ తరఫున ఆడడం అతడి ఆట స్వరూపాన్నే మార్చేసింది.ఆ జట్టు విధ్వంసక ఆల్‌రౌండర్లు ఆండ్రూ రస్సెల్, సునీల్ నరైన్ ద్వారా చాలా విషయాలు






నేర్చుకున్నాడు షరాఫు. ఆ ఇద్దరిని గమనిస్తూ.. క్రమంగా వాళ్లలా ధనాధన్ ఆడడం, ప్రత్యర్థిని ఒత్తిడిలోకి నెట్టడంలో రాటుదేలిన ఈ డాషింగ్ బ్యాటర్.. ఇటీవల యూఏఈ సీనియర్ జట్టు తరఫున కెప్టెన్ ముహమ్మద్ వసీంతో కలిసి విలువైన ఇన్నింగ్స్‌లు ఆడాడు. ప్రస్తుతం ఆసియా కప్‌లో మెరుస్తున్న షరాఫు క్రికెటర్ అవ్వడానికి కారణం భారత వెటరన్ సచిన్ టెండూల్కర్. అవును.. ఈ విషయాన్ని స్వయంగా షరాఫు వెల్లడించాడు.తొలి జ్ఞాపకం వరల్డ్ కప్‘క్రికెట్‌కు సంబంధించిన తొలి జ్ఞాపకం అంటే 2011 వన్డే వరల్డ్ కప్. ఆ టోర్నీలో నేను భారత్‌కు మద్దతుగా నిలిచాను. ఎందుకంటే క్రికెట్ లెజెండ్ సచిన్ టెండూల్కర్ ఆడుతున్న చివరి ప్రపంచ కప్ అది. ఈ టోర్నీలో మాస్టర్ బ్లాస్టర్ ఆట చూశాకే నేనూ క్రికెటర్ అవ్వాలనుకున్నా. సచిన్ స్ఫూర్తిగా తీసుకొని క్రికెట్ మీద ఇష్టం పెంచుకున్నాను’ అని షరాఫు వెల్లడించాడు.అయితే.. ఒకవేళ క్రికెటర్‌గా ప్లాన్ బీగా ఉంటుందని సైబర్ సెక్యూరిటీ కోర్స్ కూడా చేశాడట. అయితే.. ఐఎల్ టీ20లో రాణించడం.. యూఏఈలో కీలక ప్లేయర్‌గా ఎదగడంతో ఇక వెనుదిరిగి చూసుకోవాల్సి రాలేదని అంటున్నాడు షరాఫు. ఆసియా కప్ తొలి మ్యాచ్‌లో భారత్‌పై విఫలమైన అతడు.. ఒమన్‌పై మాత్రం దంచేశాడు. జట్టుకు శుభారంభం ఇస్తూ.. 51 పరుగులతో చెలరేగాడీ హిట్టర్.

## హాంకాంగ్‌పై శ్రీలంక విజయం ఈ 4 జట్లకు డూ ఆర్ డై పరిస్థితి

ఆసియా కప్ 2025 2025)లో నిన్న జరిగిన మ్యాచులో శ్రీలంక జట్టు హాంకాంగ్‌పై నాలుగు వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్ అంత ఈజీగా కొనసాగలేదు. 150 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించడంలో శ్రీలంక జట్టు ఆటగాళ్లు తడబడ్డారు. ఈ సందర్భంగా శ్రీలంక కెప్టెన్ చరిత్ అసలంక తమ జట్టు ప్రదర్శనపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, టోర్నమెంట్‌లో మరింత మెరుగ్గా ఆడాలని ఆటగాళ్లను కోరారు.అసలంక ఆవేదనఈ విజయం తమకు ఉపశమనం కలిగించినప్పటికీ, జట్టు ప్రదర్శనలో లోపాలు కనిపించాయని మ్యాచ్ అనంతరం శ్రీలంక కెప్టెన్ చరిత్ అసలంక అన్నారు. ముఖ్యంగా బౌలింగ్‌లో మొదటి మూడు ఓవర్లలో జట్టు చాలా బలహీనంగా కనిపించిందని, 16వ ఓవర్‌లో కీలక వికెట్లు కోల్పోవడం తప్పిదమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.చిన్న ఫార్మాట్‌లో ఇలాంటి తప్పులు జరగవచ్చు, కానీ ఇవి పదేపదే జరగకూడదని అసలంక హెచ్చరించారు. జట్టు తమ ప్రదర్శనను సమీక్షించుకోవాలని, మరింత మెరుగైన ప్రదర్శన కనబరచాలని ఆయన ఆటగాళ్లకు సూచించారు. మరోవైపు హాంగ్‌కాంగ్ బ్యాటింగ్‌ను ప్రశంసిస్తూనే, శ్రీలంక బౌలర్లు మొదటి మూడు ఓవర్లలో చాలా దారుణంగా బౌలింగ్ చేశారని



విమర్శించారు.హాంకాంగ్ కెప్టెన్హాంకాంగ్ కెప్టెన్ యాసిమ్ ముర్తజా తమ జట్టు పోరాటాన్ని ప్రశంసిస్తూనే, కీలక సమయంలో చేజారిన క్యాచ్‌లు తమ ఓటమికి కారణమని ఆవేదన వ్యక్తం చేశారు. మేం 150-160 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించుకు న్నాం, అది సాధించాం. కానీ ఫీల్డింగ్‌లో చేజారిన క్యాచ్‌లు మాకు చాలా దెబ్బతీశాయని ఆయన వెల్లడించారు.సూపర్ ఫోర్‌కు 2 జట్లుప్రస్తుతం సూపర్ ఫోర్ దశకు ఇండియా, శ్రీలంక జట్లు చేరాయి. ఇక తర్వాత జరగనున్న పాకిస్తాన్, యూఏఈ.. నాకౌట్ మ్యాచ్. దీనిలో ఎవరు గెలుస్తారో వారు సూపర్ ఫోర్‌కు వెళతారు. ఓడిపోయిన జట్టు టోర్నీ నుంచి తప్పుకుంటుంది. వర్షం వల్ల మ్యాచ్ రద్దయితే నెట్ రన్ రేట్ ఆధారంగా పాకిస్తాన్ జట్టు ముందుకు వెళ్తుంది. అంటే యూఏఈ తప్పక గెలవాల్సిందే.బంగ్లాదేశ్ అఫ్ఘానిస్తాన్ మ్యాచులో కూడా బంగ్లాదేశ్ తప్పక గెలవాలి. ఓడితే టోర్నీ నుంచి నిష్క్రమిస్తుంది. అఫ్ఘానిస్తాన్‌కు ఇంకా శ్రీలంకతో ఒక మ్యాచ్ మిగిలి ఉంది. అఫ్ఘానిస్తాన్ మ్యాచ్ గెలిస్తే, బంగ్లాదేశ్ కంటే ఎక్కువ పాయింట్లు లభిస్తాయి. అఫ్ఘానిస్తాన్ రెండు మ్యాచులు ఓడితే అప్పుడు నెట్ రన్ ప్రకారం బంగ్లాదేశ్‌కు అవకాశం లభిస్తుంది.

# తప్పేమీ చేయలేదు.. షేక్ హ్యాండ్ కాంట్రవర్సీపై తొలిసారిగా స్పందించిన బీసీసీఐ


: ఆసియా కప్ మ్యాచ్‌లో భారత క్రీడాకారులు పాక్ క్రికెటర్లతో కరచాలనం చేయకపోవడం వివాదంగా మారిన నేపథ్యంలో బీసీసీఐ అధికారి ఒకరు కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రత్యర్థి జట్టు సభ్యులతో కరచాలనం చేయాలన్న తప్పనిసరి నిబంధన ఏదీ లేదని స్పష్టం చేశారు. అది కేవలం ఆనవాయితీగా వస్తున్న సుహృద్భావ చర్య మాత్రమేనని అన్నారు ‘మీరు రూల్ బుక్ కనుక చూస్తే.. ప్రత్యర్థి జట్టుతో కరచాలనంపై ఎలాంటి నిబంధన ఉండదు. అది కేవలం జట్ల మధ్య సుహృద్భావ చర్య మాత్రమే. ఆనవాయితీగా భావించొచ్చు. కరచాలనం చేయాలన్నది ప్రపంచవ్యాప్తంగా అన్ని క్రీడల్లో అనుసరించే చట్టం ఏమీ కాదు. మరి ఇలా ప్రత్యేక చట్టం ఏదీ లేనప్పుడు భారత క్రికెటర్లు పాక్ క్రీడాకారులతో కరచాలనం చేయాల్సిన అవసరం ఏమీ లేదు. పాక్‌తో ఉద్రిక్తతల నడుమ షేక్ హ్యాండ్ చేయాల్సిన అవసరం లేదు’ అని సదరు అధికారి పేర్కొన్నారఅయితే, పాక్ మాత్రం ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకుంది. కరచాలనం వదన్న భారత




క్రీడాకారుల అభిమతాన్ని పాక్ జట్టుకు తెలియజేసి మ్యాచ్ రెఫరీ యాండీ పైక్రాఫ్ట్ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించాలని పేర్కొంది. ఆయనపై అధికారికంగా ఫిర్యాదు చేసింది. యాండీని తొలగించాలని ఐసీసీని కోరింది. ఆయన తీరు ఐసీసీ నిబంధనలకు, క్రీడాస్ఫూర్తికి విరుద్ధమని స్పష్టం చేసింది. తమ డిమాండ్స్ నెరవేరకపోతే టోర్నీ నుంచి తప్పుకుంటామని కూడా హెచ్చరించింది ఆదివారం దుబాయ్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో టీమిండియా సభ్యులు పాక్ క్రీడాకారులకు షేక్ హ్యాండ్ ఇవ్వలేదు. టాస్ సమయంలో ఇరు జట్ల కెప్టెన్లు ముభావంగా ఉన్నారు. మ్యాచ్ గెలిచిన తరువాత కూడా భారత ప్లేయర్లు పాక్ క్రికెటర్లతో చేయి కలపలేదు. మౌనంగా మైదానాన్ని తమలో తామే సెలబ్రేట్ చేసుకున్నారు.

# అంతర్జాతీయ వేదికగా పాకిస్తాన్‌కు ఘోర పరాభవం.

ఆసియా కప్ 2025లో అసలే భారత జట్టు చేతిలో ఓడిపోయి విమర్శలు ఎదుర్కొంటున్న పాకిస్తాన్ జట్టు.. తాజాగా మైదానం వెలుపల కూడా ఘోర పరాజయాన్ని చవిచూసింది. భారత్ %-% పాకిస్తాన్ మ్యాచ్‌లో కరచాలన వివాదం తలెత్తిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత %రాజదీ% మ్యాచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్‌ను ఐసీసీ నుంచి తొలగించాలని డిమాండ్ చేసింది. పీసీబీ మ్యాచ్ రిఫరీపై ఫిర్యాదు చేసింది. అతను రెండు దేశాల ఆటగాళ్లను కరచాలనం చేయవద్దని కోరాడని ఆరోపించింది. కానీ, ఇప్పుడు ఐసీసీ ఈ విషయంపై తన నిర్ణయాన్ని ఇచ్చింది. ఐసీసీ మ్యాచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్‌ను తొలగించడానికి నిరాకరించింది. నివేదికల



ప్రకారం,ఫిర్యాదు చేసిన కొన్ని గంటల తర్వాత ఐసీసీ దీనిని పూర్తిగా తిరస్కరించింది.వివాదం ఎలా మొదలైంది?సెప్టెంబర్ 14న భారత్-పాకిస్తాన్ మ్యాచ్ ప్రారంభం నుంచే వివాదం మొదలైంది. రెండు జట్ల మధ్య టాస్ జరిగినప్పుడు, సూర్యకుమార్ యాదవ్ పాకిసా _న్ కెప్టెన్ సల్మాన్ అగాతో కరచాలనం చేయలేదు. ఆ తర్వాత, మ్యాచ్ గెలిచిన తర్వాత కూడా టీం ఇండియా పాకిస్తాన్ ఆటగాళ్లతో కరచాలనం చేయలేదు. అలాగే పాకిస్తాన్ కెప్టెన్ సల్మాన్ అగా కూడా మ్యాచ్ తర్వాత ప్రెజెంటేషన్‌కు రాలేదు. దీంతో ఈ విషయం మరింత తీవ్రమైంది.

## ఐపీవోకి మెడికవర్ హాస్పిటల్స్ రూ.250 కోట్లతో

# హైదరాబాద్‌లో మరో రెండు దవాఖానలు

సూపర్-స్పెషాల్టీ హెల్త్‌కేర్ సేవల సంస్థ మెడికవర్ హాస్పిటల్స్..హైదరాబాద్‌లో మరో 2 హాస్పిటల్స్‌ను ప్రారంభించబోతున్నది. రూ.100 కోట్లతో సికింద్రాబాద్‌లో ఏర్పాటు చేసిన దవాఖానను ఈ నెల 16న, రూ.150 కోట్లతో కోకాపేట వద్ద ఏర్పాటు చేస్తున్న హాస్పిటల్ ఈ ఏడాది చివరినాటికి అందుబాటులోకి రానున్నట్టు కంపెనీ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ అనిల్ కృష్ణ తెలిపారు. దీంతో అదనంగా 800 పడకలు అందుబాటులోకి రానున్నాయన్నారు. ఈ పెట్టుబడులను అంతర్గత వనరుల ద్వారా, ఆర్థిక సేవల సంస్థల వద్ద రుణాలు తీసుకున్నట్టు చెప్పారు. వ్యాపార విస్తరణకు అవసరమైన నిధులను సేకరించడానికి వచ్చే ఏడాది ఐపీవోకి రానున్నట్టు ఆయన ప్రకటించారు. ఎంతమేర సేకరించేదానిపై ఆయన స్పష్టమైన సమాధానం ఇవ్వలేదు. మౌలిక సదుపాయాల కల్పనకోసం, రుణాలను తగ్గించుకోవడానికి ఐపీవో ద్వారా సేకరించిన నిధులను వినియోగించనున్నట్టు ఆయన ప్రకటించారు. గడిచిన ఆర్థిక సంవత్సరంలో రూ.1,850 కోట్లుగా నమోదైన టర్నోవర్, ఈసారి రూ.2 వేల కోట్లు అధిగమించనున్నదన్నారు. తెలంగాణతోపాటు ఏపీ, బెంగళూరు, పూణెలలో 23 హాస్పిటల్స్ ఉండగా, పడకల కెపాసిటీ 5,750 ఉన్నది.చిన్న నగరాలపై




దృష్టిప్రస్తుతం మెట్రో నగరాల్లో దవాఖానాలను ఏర్పాటు చేసిన సంస్థ..సమీప భవిష్యత్తులో ద్వితీయ శ్రేణి నగరాలకు విస్తరించనున్నట్టు ఆయన ప్రకటించారు. ఇందుకోసం ఆయా నగరాల్లో చిన్న స్థాయి హాస్పిటల్స్‌ను కొనుగోలు చేసే ఆలోచన కూడా ఉన్నదని, ప్రస్తుతం ఈ విషయంపై ప్రధానంగా దృష్టి సారించినట్టు చెప్పారు. ఇదే క్రమంలో చందానగర్‌లో ఉన్న ఆసుపత్రి సామర్థ్యాన్ని మరో 150 పడకలు పెంచుతున్నట్టు తెలిపారు. హాస్పిటల్ రంగం పలు ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొంటున్నదని, ముఖ్యంగా క్లినికల్ ప్రతిభ ఉన్నవారు చాలా తక్కువ స్థాయిలో ఉన్నారని, దీనికి తోడు హెల్త్‌కేర్ ఖర్చులు అధికం కావడం, అంతర్జాతీయ స్థాయిలో కరెన్సీలు తీవ్ర ఆటుపోటులకు గురికావడం, టారిఫ్‌లు, నూతన మెడికల్ టెక్నాలజీ పరికరాలకోసం అధికంగా నిధులు వెచ్చించాల్సి వస్తున్నదన్నారు.

# ఏటీఎమ్ మెషీన్‌లో డబ్బు ఇరుక్కుపోయినప్పుడు ఏం చేయాలంటే?

ఏటీఎమ్‌లో డబ్బు ఇరుక్కుపోవడమనే సమస్యను చాలా మంది ఏదోక సందర్భంలో ఎదుర్కొనే ఉంటారు. సాంకేతిక సమస్య లేదా ఇతర కారణాల వల్ల అప్పుడప్పుడూ ఇలా జరిగే అవకాశం ఉంది. ఇలా ఇరుక్కున్న డబ్బును బయటకు లాగడం కష్టంగా మారుతుంది. దీంతో, ఏం చేయాలో పాలుపోక జనాలు తెగ ఇబ్బంది పడుతుంటారు. కొన్ని సందర్భాల్లో విత్‌డ్రా చేసుకున్న డబ్బులో కొంత మొత్తాన్ని మెషీన్‌లు ఇస్తుంటాయి. మిగతాది లోపలే ఇరుక్కుపోతుంటుంది. సర్వర్ సమస్యలో లేదా ఏటీఎమ్‌లో సాంకేతిక లోపాలు తలెత్తినప్పుడు ఇలా జరుగుతుంటుంది. అయితే, ఇలాంటి పరిస్థితి ఎదురైనప్పుడు టెన్షన్ పడాల్సిన అవసరం లేదని అనుభవజ్ఞులు చెబుతున్నారునిపుణులు చెప్పేదాని ప్రకారం, ఏటీఎమ్‌లో నోట్లు ఇరుక్కుపోయినప్పుడు వాటిని బలవంతంగా బయటకు లాగే ప్రయత్నం చేయకూడదు. నోట్లు వాటంతట అవే బయటకు వస్తాయేమో వేచి చూడాలి. రెండు మూడు నిమిషాలు ఆగాలి. చాలా సందర్భాల్లో కొన్ని నిమిషాల తరువాత కెరెన్సీ నోట్లు వాటంతట అవే బయటకు వస్తాయి. కాబట్టి, టెన్షన్ పడకుండా ప్రశాంతంగా ఉండాలి. నోట్లు బయటకు రాని పక్షంలో బ్యాంకులు ట్రాన్సాక్షన్ ఫెయిల్ అయినట్టుగా పరిగణించి డబ్బును మళ్లీ కస్టమర్ అకౌంట్‌కు 24 గంటల్లో బదిలీ చేస్తాయి. అకౌంట్‌లో డబ్బు కట్ అయినా మెషీన్ నుంచి నోట్లు బయటకు రాని సందర్భాల్లో ముందుగా ట్రాన్సాక్షన్ రిసీట్‌ను జాగ్రత్తగా పెట్టుకోవాలి రిసీట్ లేని సందర్భాల్లో బ్యాంకు నుంచి వచ్చే ఎస్ఎమ్ఎస్ లేదా బ్యాంట్ స్టేట్‌మెంట్ ద్వారా ఫిర్యాదు



చేయొచ్చు. ట్రాన్సాక్షన్ ఫెయిల్ అయిన 24 గంటల్లోపు డబ్బు అకౌంట్‌లో పడకపోతే వెంటనే బ్యాంకు కస్టమర్ సర్వీసును సంప్రదించాలి. ఏటీఎమ్ లొకేషన్, అది ఏ బ్యాంకుకు చెందినదీ, విత్ డ్రా చేసిన తేదీ, సమయం, ట్రాన్సాక్షన్ ఐడీ వంటి వివరాలు ఇవ్వాలి.డబ్బు ఇలా ఇరుక్కుపోయిన సందర్భాల్లో ఏటీఎమ్ మెషీన్ మానిటర్ స్క్రీన్‌పై ఉన్న మెసేజ్‌ను ఫొటో తీసుకోవాలని కూడా అనుభవజ్ఞులు చెబుతున్నారు. ఇక కస్టమర్ కేర్ ద్వారా సమస్య పరిష్కారం కాకపోతే వెంటనే సమీపంలోని బ్యాంకు బ్రాంచ్‌లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయాలి. బ్యాంకు అధికారిక వెబ్ సైట్ ద్వారా కూడా ఫిర్యాదు చేయొచ్చు. ఇలాంటప్పుడు కంప్లెయింట్ నెంబర్‌ను గుర్తుంచుకోవాలి. నిపుణులు చెప్పేదాని ప్రకారం, ఇలాంటి సమస్యలన్నీ గరిష్ఠంగా 10 రోజుల్లోపు పరిష్కారం అవుతాయిసమస్యలు ఎదురైనప్పుడు ఏటీఎమ్‌ను సొంతంగా రిపేర్ చేసే ప్రయత్నం చట్ట విరుద్ధమన్న విషయం అస్సలు మర్చిపోకూడదు. ఇక ఆర్‌బీఐ నిబంధనల ప్రకారం, బ్యాంకులు ఈ ఫిర్యాదులను గరిష్ఠంగా 45 రోజుల్లోపు పరిష్కరించాలి. లేని పక్షంలో కస్టమర్లకు తాము నష్టపోయిన మొత్తంతో పాటు వడ్డీ కూడా తిరిగి చెల్లించాల్సి ఉంటుంది.

# షాకింగ్.మళ్లీ పెరిగిన బంగారం, వెండి ధరలు

బంగారం, వెండి కొనుగోలు చేయాలని భావిస్తున్నవారికి మళ్లీ షాకింగ్ న్యూస్. నిన్న తగ్గిన ధరలు కొంత ఊరట ఇచ్చినా, అది ఎక్కువ కాలం నిలవలేదు. మళ్లీ ధరలు పెరిగి, కొనుగోలుదారులను ఆందోళనలోకి నెట్టేశాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, సెప్టెంబర్ 16, 2025 ఉదయం 11 గంటల సమయంలో బంగారం, వెండి రేట్లు ఒక్కసారిగా పెరిగిపోయాయి. ఈ పెరుగుదల పండుగల సీజన్ ముందు మరింత ప్రభావం చూపనుంది.ఈ రోజు బంగారం ధరలు (సెప్టెంబర్ 16, 2025)24-క్యారెట్ బంగారం: గ్రాముకు రూ. 11,193 (రూ. 87 పెరుగుదల22-క్యారెట్ బంగారం: గ్రాముకు రూ. 10,260 (రూ. 80 పెరుగుదల)18-క్యారెట్ బంగారం: గ్రాముకు రూ. 8,395 (రూ. 66 పెరుగుదల)వెండి ధరలు కూడా హైదరాబాద్, విజయవాడలో కిలోకు రూ.1,44,000కు చేరుకున్నాయి. (రూ.1,100 పెరుగుదల) ప్రధాన నగరాల్లో బంగారం ధరలు (గ్రాముకు) చెన్నైలో 24 క్యారెట్ బంగారం గ్రాముకు రూ.11,215 కాగా, 22 క్యారెట్ రూ.10,280, 18 క్యారెట్ రూ.8,515



ముంబైలో 24 క్యారెట్ రూ.11,193, 22 క్యారెట్ రూ.10,260, 18 క్యారెట్ రూ. 8,395ఢిల్లీలో 24 క్యారెట్ రూ.11,208, 22 క్యారెట్ రూ.10,275, 18 క్యారెట్ రూ.8,409 కోల్‌కతాలో 24 క్యారెట్ రూ.11,193, 22 క్యారెట్ రూ.10,260, 18 క్యారెట్ రూ.8,395 బెంగళూరులో 24 క్యారెట్ రూ.11,193, 22 క్యారెట్ రూ.10,260, 18 క్యారెట్ రూ.8,395.హైదరాబాద్, కేరళ, పూణెలో కూడా బంగారం ధరలు సమానంగా ఉన్నాయి 24 క్యారెట్ రూ.11,193, 22 క్యారెట్ రూ.10,260, 18 క్యారెట్ రూ.8,395. బంగారం, వెండి ధరలు ఎప్పటికప్పుడు మారుతుంటాయి. కాబట్టి మీరు కొనుగోలు చేయాలని భావించినప్పుడు మళ్లీ రేట్లు గురించి తెలుసుకుని నిర్ణయం తీసుకోవడం మంచిది.

# సూచీల వరుస ర్యాలీకి బ్రేక్



ముంబై,దేశీయ స్టాక్ మార్కెట్ల వరుస ర్యాలీకి బ్రేక్‌పడింది. వరుసగా ఎనిమిది రోజులుగా పెరుగుతూ వచ్చిన సూచీలకు ఐటీ, వాహన రంగ షేర్లు ప్రాఫిట్ బుకింగ్ జరగడంతో సూచీలు నష్టపోయాయి.వడ్డీరేట్ల తగ్గింపుపై అమెరికా ఫెడరల్ రిజర్వు ఈ వారంలోనే నిర్ణయం తీసుకోనుండటంతో మదుపరులు అప్రమత్తకు మొగ్గుచూపారు. ఫలితంగా ఐదు రోజులుగా పెరుగుతూ వచ్చిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ 118.96 పాయింట్లు కోల్పోయి 81,785.74 వద్ద ముగియగా, నిఫ్టీ 44.80 పాయింట్లు నష్టపోయి 25,069.20 వద్ద ముగిసింది

# పాపం మంచు వారి అబ్బాయికి అన్ని కష్టాలా



వింటున్నారుగా మనోజ్ ఏమంటున్నారో.. నిజంగానే ఇన్నాళ్లూ మంచు వారబ్బాయి ఇన్ని కష్టాల్లో ఉన్నాడని చాలా మందికి తెలియదు. మిరాయ్ సక్సెస్ ఎవరికి ఎంత ఉపయోగపడుతుందో తెలియదు కానీ మనోజ్‌కు మాత్రం ఊపిరి పోసింది.తననే కాదు.. తన కుటుంబాన్నే కాపాడింది ఈ సినిమా అంటూ కన్నీరు పెట్టుకున్నారు మనోజ్. దీన్నిబట్టి ఈ సినిమా అతడికి ఎంత కీలకమో అర్థమైంది. చాలా ఏళ్ళ గ్యాప్ తర్వాత ఈ మధ్యే భైరవం సినిమాలో విలన్‌గా నటించారు మనోజ్.. కానీ అది వర్కవుట్ కాలేదు. తననే కాదు.. తన కుటుంబాన్నే కాపాడింది ఈ సినిమా అంటూ కన్నీరు పెట్టుకున్నారు మనోజ్. దీన్నిబట్టి ఈ సినిమా అతడికి ఎంత కీలకమో అర్థమైంది. చాలా ఏళ్ళ గ్యాప్ తర్వాత ఈ మధ్యే భైరవం సినిమాలో విలన్‌గా నటించారు మనోజ్.. కానీ అది వర్కవుట్ కాలేదు.ఇప్పుడు మిరాయ్‌తో ప్యాన్ ఇండియన్ యాక్టర్ అయిపోయారు. మనోజ్ సపోర్టింగ్ రోల్స్ చేస్తే ఆఫర్స్ క్యూ కడతాయి. పైగా మంచి పర్ఫార్మర్ కూడా..! ఇన్నాళ్లూ వ్యక్తిగత కారణాలతో కెరీర్‌పై ఫోకస్ చేయని మనోజ్.. ఇకపై వరసగా సినిమాలు చేస్తానంటున్నారు.ఇప్పుడు మిరాయ్‌తో ప్యాన్ ఇండియన్ యాక్టర్ అయిపోయారు. మనోజ్ సపోర్టింగ్ రోల్స్ చేస్తే ఆఫర్స్ క్యూ కడతాయి. పైగా మంచి పర్ఫార్మర్ కూడా..! ఇన్నాళ్లూ వ్యక్తిగత కారణాలతో కెరీర్‌పై ఫోకస్ చేయని మనోజ్.. ఇకపై వరసగా సినిమాలు చేస్తానంటున్నారు.ఆ మధ్య కుటుంబంతో విభేదాల నేపథ్యంలో అన్న విష్ణు నటించిన కన్నప్ప సినిమాపై సెటైర్లు కూడా వేసారు మనోజ్. కానీ ఇప్పుడు అదే విష్ణు మిరాయ్ టీంకు ఆల్ ది బెస్ట్ అని ట్వీట్ చేస్తే.. థ్యాంక్యూ అన్న అని రిప్లై ఇచ్చి ప్రేమను చూపించారు మనోజ్.ఆ మధ్య కుటుంబంతో విభేదాల నేపథ్యంలో అన్న విష్ణు నటించిన కన్నప్ప సినిమాపై సెటైర్లు కూడా వేసారు మనోజ్. కానీ ఇప్పుడు అదే విష్ణు మిరాయ్ టీంకు ఆల్ ది బెస్ట్ అని ట్వీట్ చేస్తే.. థ్యాంక్యూ అన్న అని రిప్లై ఇచ్చి ప్రేమను చూపించారు మనోజ్.మొత్తానికి ఇటు ప్రొఫెషనల్, అటు పర్సనల్‌గా కరెక్ట్ రూట్‌లోనే ఉన్నారీయన. మరి ఈ సక్సెస్ మొత్తానికి ఇటు ప్రొఫెషనల్, అటు పర్సనల్‌గా కరెక్ట్ రూట్‌లోనే ఉన్నారీయన. మరి ఈ సక్సెస్ అన్నాదమ్ములను కూడా కలుపుతుందేమో చూడాలి.

# విజయ్ దేవరకొండ నా సెలబ్రెటీ క్రష్



విజయ్ దేవరకొండ సినిమాలకు ఉన్న ఫాలోయింగ్ గురించి చెప్పక్కర్లేదు. ఇటీవలే కింగ్డమ్ సినిమాతో అడియన్స్ ముందుకు వచ్చారు. ఎలాంటి అంచనాలు లేకుండా వరుస సినిమాలతో అలరిస్తున్నారు. ఇటీవలే ఓ యంగ్ హీరోయిన్ విజయ్ దేవరకొండ గురించి ఆసక్తికర కామెంట్స్ చేసింది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా..?టాలీవడ్ రౌడీ హీరో విజయ్ దేవరకొండ క్రేజ్ గురించి చెప్పక్కర్లేదు. అర్జున్ రెడ్డి, గీతా గోవిందం వంటి హిట్లతో స్టార్ డమ్ సంపాదించుకున్నారు. ఇటీవలే కింగ్డమ్ మూవీతో అడియన్స్ ముందుకు వచ్చారు. గౌతమ్ తిన్ననూరి తెరకెక్కించిన ఈ మూవీ మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు విజయ్ తన నెక్స్ ప్రాజెక్ట్స్ పై ఫోకస్ పెట్టారు. ఇదిలా ఉంటే.. తాజాగా ఓ యంగ్ హీరోయిన్ విజయ్ దేవరకొండ తన సెలబ్రెటీ క్రష్ అని చెప్పుకొచ్చింది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. ? ఆమె మరెవరో కాదు.. కోలీవుడ్ హీరోయిన్ అనికా సురేంద్రన్. నవంబర్ 27, 2004న కేరళలోని మంజేరిలో జన్మించారు. ఆరేళ్ల వయసులోనే బాలనటిగా తెరంగేట్రం చేసింది. 2010లో కథ తుడారున్న చిత్రంతో మలయాళ సినిమాలో బాలనటిగా అరంగేట్రం చేసింది. 2022 వరకు దాదాపు 12 సంవత్స రాలు తమిళ, తెలుగు సినిమాల్లో బాలనటిగా నటించి గుర్తింపు తెచ్చుకుంది. 2015లో గౌతమ్ వాసుదేవ్ మీనన్ దర్శకత్వం వహించిన ఎన్నై అరిందాల్ చిత్రంతో అనికా సురేంద్రన్ తమిళ సినిమాలో బాలనటిగా అరంగేట్రం చేసింది. ఇందులో త్రిష, అజిత్ కూతురిగా కనిపంచింది. బాలనటిగా అనేక చిత్రాల్లో నటించిన ఆమె.. ఇప్పుడు కథానాయికగా మారి ంది. ఇప్పుడిప్పుడే హీరోయిన్ గా నటిస్తుంది. ఈ క్రమంలో తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె ఆసక్తికర విషయాలు పంచుకుంది. ఫిబ్రవరి 2025లో థియేటర్లలో విడుదలైన నిలవుకు ఎన్మేల్ ఎన్నడి కోపం (జాబిలమ్మా నీకు అంత కోపమా) చిత్రంలో నటించింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో సెలబ్రెటీ క్రష్ ఎవరు అని అడగ్గా.. తెలుగు హీరో విజయ్ దేవరకొండ అని చెప్పుకొచ్చింది. దీంతో అనిక కామెంట్స్ నెట్టింట వైరలవుతున్నాయి.

# జానపద గాథతో 'జటాధర'



నవ దళపతి సుధీర్ బాబు నటిస్తున్న తాజా చిత్రం 'జటాధర' లో ఆసక్తికరమైన స్టార్ కాస్ట్ ఉంది. ఈ సినిమాతోనే బాలీవుడ్ భామ, శతృఘ్న సిన్హా కుమార్తె సోనాక్షి సిన్హా టాలీవుడ్ ఎంట్రీ ఇస్తోంది. అలానే చాలా కాలం తర్వాత శిల్పా శిరోద్కర్ తెలుగు సినిమా రంగంలోకి రీ-ఎంట్రీ ఇస్తోంది. అప్పట్లో ఉదయ్ కిరణ్ 'లవ్ టుడే'లో హీరోయిన్ గా నటించిన టీ-సీరిస్ అధినేత భూషణ్ కుమార్ భార్య దివ్యా ఖోస్లా కూడా ఇందులో కీలక పాత్ర పోషిస్తోంది. ఇతర ప్రధాన పాత్రలను ఇంద్రకృష్ణ, రవిప్రకాశ్, నవీన్ నేని, రోహిత్ పాఠక్, ఝాన్సీ, రాజీవ్ కనకాల, శుభలేఖ సుధాకర్ తదితరులు పోషిస్తున్నారు. తెలుగు, హిందీ భాషల్లో రూపుదిద్దుకుంటున్న ఈ సూపర్ నేచురల్ మైథలాజికల్ థ్రిల్లర్ రిలీజ్ డేట్ ఫిక్స్ అయ్యింది. నవంబర్ 7న ఈ సినిమా విడుదల కానుంది. దీనికి వెంకట్ కళ్యాణ్, అభిషేక్ జైస్వాల్ దర్శకత్వం వహిస్తున్నారు. హై-ఆక్టేన్ విజువల్స్, పౌరాణిక ఇతివృత్తాలతో ఈ చిత్రం గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ను అందించబోతోందని వారు తెలిపారు.జీ స్టూడియోస్, ప్రేరణ అరోరా సమర్పణలో ఈ సినిమా రూపుదిద్దుకుంటోంది. ఈ సినిమా గురించి జీ స్టూడియోస్ సీబీఓ ఉమేశ్ కుమార్ బన్సాల్ మాట్లాడుతూ, 'జటాధర' సాధారణ సినిమా కాదు. ఇది ఒక గ్రేట్ ఎక్స్ పీరియన్స్ ను ప్రేక్షకులకు ఇవ్వబోతోంది. ఈ మూవీ స్కేల్, స్టోరీ టెల్లింగ్, విజన్ పరంగా ఇది ఓ కొత్త లోకంలోకి ఆడియెన్స్ కు తీసుకెళ్తాయి' అని అన్నారు. ఇది ఎమోషనల్ గా, విజువల్ గా రేర్ ఎక్స్ పీరియన్స్ ను అందిస్తుందని ప్రేరణ అరోరా తెలిపారు. 'జటాధర' ఒక ఫోక్ టేల్ నుండి పుట్టిన అద్భుతమైన కథ అని, డివైన్ పవర్, కాస్మిక్ డెస్టినీ ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందిస్తుందని దర్శకులు అభిషేక్, వెంకట్ కళ్యాణ్ చెప్పారు

# బ్యాడ్ లక్ అంటే నిధి పాపదే పాపం



ఒక ఇంటర్వ్యూలో కోట శ్రీనివాసరావు ఇండస్ట్రీలో ఉండడం గురించి ఒక డైలాగ్ చెప్పాడు. ఇండస్ట్రీలో ఉండాలంటే గుమ్మడికాయంత టాలెంట్ ఉంటే సరిపోదు.. ఆవగింజంత అదృష్టం కూడా ఉండాలట. పాపం ప్రస్తుతం హాట్ బ్యూటీ నిధి అగర్వాల్ గురించి ఫ్యాన్స్ అందరూ అలానే అనుకుంటున్నారు. అదృష్టం వచ్చినట్టే వచ్చి చేజారిపోతుందని. నిధి.. సవ్యసాచి సినిమాతో తెలుగుతెరకు పరిచయమైంది. అమ్మడి అందానికి మొదటి సినిమాకే కుర్రకారు క్యూ కట్టేశారు. ఇక ఉండిపో ఉండిపో అని ఇస్మార్ట్ శంకర్ లో అందంగా అందాలను చూపించేసరికి.. నిధి పాపనే గుండెల్లో ఉంచేసుకున్నారు.ఇస్మార్ట్ శంకర్ హిట్ తరువాత నిధి స్టార్ హీరోయిన్ గా మారుతుంది అనుకున్నారు. కానీ, అవకాశాలు కూడా కరువయ్యాయి. అయినా పట్టువదలని లేడీ విక్రమార్కుడిలా నిధి తమిళ్, తెలుగు రెండింటిని కవర్ చేసి.. రెండు చోట్ల బొక్కబోర్లా పడింది. మధ్యలో కొద్దిగా గ్యాప్ తీసుకొని హరిహర వీరమల్లుతో వీరవిహారం చేసింది. అమ్మడి నటన, డ్యాన్స్ కు ఫ్యాన్స్ ఫిదా అయితే అయ్యారు కానీ, విజయాన్ని అందించలేకపోయారు. అలా వీరమల్లు కూడా తుస్సుమంది.ఇక వీరమల్లు పోయినా మిరాయ్ లో ఒక స్పెషల్ సాంగ్ చేశాం కదా.. అది హిట్ అయితే రేంజ్ మారిపోతుంది అని ఎన్నో అంచనాలు పెట్టుకుంది. అనుకున్నది ఒక్కటి అయ్యింది ఒక్కటి అన్నట్లు.. మీరే లో కథ డిస్టర్బ్ అవుతుందని స్పెషల్ సాంగ్ ఏంటి.. వైరల్ అయిన సాంగ్ నే తీసేశారు. దీంతో బంగారం లాంటి సాంగ్ కూడా ఎడిట్ లోకి పోయింది. అలా నిధి స్పెషల్ సాంగ్ కానరాకుండా పోయింది. మిరాయ్ లో కనుక నిధి సాంగ్ ఉండి ఉంటే.. ఈపాటికి నిధి పాప సోషల్ మీడియా సెన్సేషన్ గా మారిపోయేది. ఇక్కడ కూడా అమ్మడిని బ్యాడ్ లక్ వదలలేదు.ఇక ప్రస్తుతం నిధి ఆశలన్నీ ది రాజాసాబ్ పైనే పెట్టుకుంది. ప్రభాస్ హీరోగా మారుతీ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో నిధి ఒక హీరోయిన్ గా నటిస్తోంది. టీజర్ చూసాక ప్రభాస్ ప్రేమించేది నిధినే అని తెలుస్తోంది. ఈ లెక్కన మెయిన్ హీరోయిన్ నిధినే అని టాక్. ఇక మాళవిక మోహనన్, రిద్ది కుమార్ ఉన్నా చాలా కనిపించి మొదటనే మార్కులు కొట్టేసింది నిధి. ఇక రాజాసాబ్ సంక్రాంతి కానుకగా రిలీజ్ కావడానికి సిద్ధమవుతుంది. ఇన్ని బ్యాడ్ లక్ లు వచ్చినా.. నిధి, రాజాసాబ్ పై ఎంతో నమ్మకాన్ని పెట్టుకుంది. మరి ఆ సినిమా అయినా అమ్మడిని కాపాడుతుందా.. ? లేదా.. ? అనేది చూడాలి.

# భాగ్యశ్రీ బోర్సే కోలీవుడ్ ఎంట్రీ ఖాయం



సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వంలో దుల్కర్ సల్మాన్ హీరోగా నటిస్తున్న'కాంత' చిత్రంతో యంగ్ హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే కోలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు.భాగ్యశ్రీ బోర్సే కోలీవుడ్ ఎంట్రీ ఖాయంవేఫేరర్ ఫిలిమ్స్ సహకారంతో స్పిరిట్ మీడియా నిర్మించిన ఈ చిత్రంలో సముద్రఖని ముఖ్య పాత్ర పోషించారు. మద్రాస్ మహానగరంలో 1950నాటి సంస్కృతి నేపథ్యంలో ఈ మూవీని తెరకెక్కిస్తున్నారు. భాగ్యశ్రీ బోర్సే కోలీవుడ్ ఎంట్రీ ఖాయంఈ ఎంట్రీ గురించి భాగ్యశ్రీ మాట్లాడుతూ, 'కాంత'తో తమిళ షంగా ఉంది. ఇది నా సినీ కెరీర్‌కు అత్యంత ప్రత్యేకమైనది. దుల్కర్, సముద్రఖని వంటి సీనియర్ ఆర్టిస్టులతో కలిసి ఈ అందమైన కథకు ప్రాణం పోయడం నా అదృష్టంగా భావిస్తున్నాను.ఈ సినిమా చిత్రీకరణ సమయంలో మేము ఎంతగానో ఎంజాయ్ చేశాం.. అదే అనుభూతిని ప్రేక్షకులు కూడా పొందుతారు. మున్ముందు కోలీవుడ్ ప్రేక్షకులు నన్ను ఆదరిస్తారని బలంగా నమ్ముతున్నాను' అని ఆమె పేర్కొన్నారు.ఇదిలాఉంటే భాగ్య శ్రీ నటించిన కింగ్డమ్ ఇటీవలే విడుదలై హిట్ అవగా ఆంధ్రా కింగ్ తాలుఖా ( అల్లు అర్జున్ ,అట్లీ కాంబోలో వస్తున్న సినిమాలోనూ నటిస్తోంది. ఇవిగాక మరో రెండు తెలుగు సినిమాలతో ఫుల్ బిజీగా ఉంది.

# హరిత హరీష్ సింపతీ గేమ్ ఇమ్మాన్యుయెల్ కామెడీ షో



బిగ్ బాస్ తెలుగు 9వ సీజన్ మొదటి వారం సక్సెస్ ఫుల్‌గా ముగిసింది. కొరియోగ్రాఫర్ శ్రష్టి వర్మ ఫస్ట్ కంటెస్టెంట్‌గా ఎలిమినేట్ కాగా, రెండో వారం ఆసక్తికరంగా ఆరంభమైంది. ఎనిమిదో రోజు ఎపిసోడ్‌లో హౌజ్‌లో ఫుడ్ చర్చలు, సింపతీ గేమ్, కామెడీ ఎంటర్‌టైన్‌మెంట్, నామినేషన్లతో హైలైట్‌గా నిలిచింది. మొదటి ఎలిమినేషన్ తరువాత హౌజ్‌లో ఫుడ్ అంశమే పెద్ద చర్చకు దారి తీసింది. ఎవరికెంత ఇవ్వాలి, ఫ్రూట్స్ పంపిణీ ఎలా ఉండాలి, దొంగతనం జరగకుండా ఏ జాగ్రత్తలు తీసుకోవాలి అనే విషయాలపై కంటెస్టెంట్లు చర్చించారు. అదే సమయంలో ఎవరు కుక్ చేయాలి, కెప్టెన్‌కి అసిస్టెంట్లు ఎవరవ్వాలి అనే అంశం కూడా డిబేట్‌గా మారింది. ఈ సందర్భంలో హరిత హరీష్ మౌనం పాటిస్తూ ఒంటరిగా కనిపించాడు.హరిత హరీష్ సైలెంట్‌గా ఉండటంపై బిగ్ బాస్ అతడిని కన్ఫెషన్ రూమ్‌కి పిలిపించారు. తనపై క్యారెక్టర్ అస్సాసినేషన్ జరుగుతోందని, ముఖ్యంగా రెడ్ రోజెస్ విషయాన్ని తప్పుగా చూపిస్తున్నారని హరీష్ ఆవేదన వ్యక్తం చేశాడు. తన ఫ్యామిలీపై దాని ప్రభావం ఎలా ఉంటుందో అని ఆందోళన వ్యక్తం చేశాడు. దీనికి బిగ్ బాస్ స్పందిస్తూ, ఆటలో ఇలాంటి ఆటుపోట్లు సహజమని, వాటిని ఎదుర్కోవడమే సక్సెస్ కీ అని ధైర్యం నింపారు. అలాగే హరీష్‌ని చూసుకోవాలని రాముకి బాధ్యత అప్పగించారు. మరోవైపు ఇమ్మాన్యుయెల్ తన కామెడీతో హౌజ్‌లో నవ్వులు పూయించాడు. రీతూ చౌదరీ, డీమాన్ పవన్ ప్రైవేట్‌గా భోజనం చేస్తుండగా, రీతూని మిస్ అవుతున్నానని, పవన్ మధ్యలోకి వచ్చాడని ఫన్నీగా కామెంట్ చేశాడు ఇమ్ము. తర్వాత తనూజ తన నడుము గిల్లిందని చెప్పి కూడా హౌజ్‌ని నవ్వుల్లో ముంచేశాడు. ఇది ఆ రోజు ఎపిసోడ్‌లో హైలైట్‌గా నిలిచింది.నామినేషన్ల సమయంలో కెప్టెన్ సంజన తప్ప మిగతావారంతా ఇద్దరిని నామినేట్ చేశారు. తనూజ మొదట హరీష్‌ని నామినేట్ చేసింది. బుల్లితెరపై బిగ్‌బాస్ రియాల్టీ షోకు మంచి రెస్పాన్స్ వస్తుంది. అందుకే అన్ని భాషలలో ఈ షోను చూసేందుకు జనాలు తెగ ఆసక్తి చూపిస్తుంటారు. హిందీ, తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం భాషలలో ఈ షో ఇప్పటికే పలు సీజన్స్ కంప్లీట్ చేసుకుంది. ప్రస్తుతం తెలుగులో ఈ షో 8 సీజన్స్ కంప్లీట్ కాగా.. ఇప్పుడు 9వ సీజన్ స్టార్ట్ అయ్యింది. ఇటీవలే ఫస్ట్ వీక్ ఎలిమినేషన్ ప్రాసెస్ సైతం జరిగిపోయింది. అయితే ఓ హీరోయిన్ మాత్రం బిగ్‌బాస్ షోపై సంచలన కామెంట్స్ చేసింది. అంతేకాదు.. దాదాపు 11 సంవత్సరాలుగా ఈ షో ఆఫర్ రిజెక్ట్ చేస్తుందట. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. ? తనే హీరోయిన్ తను శ్రీ దత్తా. వీరభద్ర సినిమాతో తెలుగు సినిమా ప్రపంచంలోకి అడుగుపెట్టింది. నందమూరి బాలకృష్ణ హీరోగా నటించిన ఈ సినిమా డిజాస్టర్ అయ్యింది. ఆ తర్వాత హిందీలో వరుస సినిమాల్లో నటిస్తూ మంచి గుర్తింపు తెచ్చుకుంది.ఆ తర్వాత సినిమాలకు దూరమై పెళ్లి చేసుకుని సెటిల్ అయ్యింది. ఇటీవలే తన ఇంట్లో వాళ్లు వేధిస్తున్నారని.. టార్చర్ తట్టుకోలేకపోతున్నానని.. ఎవరైనా సాయం చేయాలంటూ ఓ వీడియోను షేర్ చేసింది. దీంతో ఆ వీడియో నెట్టింట హాట్ టాపిక్ అయ్యింది. ఇక ఇప్పుడు బిగ్‌బాస్ షోపై సంచలన కామెంట్స్ చేసింది. గత 11 సంవత్సరాలుగా తనకు బిగ్‌బాస్ ఆఫర్ వస్తుందని.. తనకు రూ.1.65 కోట్లు ఆఫర్ చేసినా ఆ షోకు వెళ్లడం లేదని చెప్పుకొచ్చింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఈ విషయాలు వెల్లడించింది. నిర్మాతలు తనకు నింగి నుంచి చంద్రుడిని తీసుకొచ్చినా జీవితంలో బిగ్ బాస్ షోకు వెళ్లనని తెలిపింది.బిగ్‌బాస్ షోలో మహిళలు, పురుషులు ఒకే బెడ్ పై పడుకుంటారు.. అదే ప్లేస్ లో కొట్లాడుకుంటారు. నా ఆహం విషయంలో చాలా జాగ్రత్తగా ఉంటాను. ఈ రియాల్టీ షో కోసం ఒకే మంచచంపై మరో వ్యక్తితో పడుకునే అమ్మాయిని వారు ఎలా అనుకుంటారు.. ? నేను అంత చీప్ కాదు.. నాకు ఎన్ని కోట్లు ఇచ్చినా బిగ్‌బాస్ వెళ్లను.. నా కుటుంబంతోనే కలిసి ఉంటాను అంటూ చెప్పుకొచ్చింది.గత వారం తన ప్రవర్తనపై ఆయన అవమానకరంగా మాట్లాడాడని, ఫుడ్ విషయంలో కూడా ఇబ్బంది కలిగించాడని ఆరోపించింది. ఇద్దరి మధ్య ఘర్షణాత్మక వాగ్వాదం చోటు చేసుకుంది. రెండో నామినేషన్‌గా ఫ్లోరా సైనీని ఎంచుకుని, ప్రతిదానికి గొడవ పెట్టుకుంటుందని ప్రశ్నించింది. మర్యాద మనీష్.. భరణిని నామినేట్ చేస్తూ, గొడవలు పెట్టుకుంటున్నాడని, డబుల్ గేమ్ ఆడుతున్నాడని విమర్శించాడు. రీతూని నామినేట్ చేస్తూ రూల్స్ బ్రేక్ చేస్తుందని, పనులు సరిగ్గా చేయడం లేదని ఆరోపించాడు. రీతూ దీనిపై కౌంటర్ ఇచ్చింది.శనివారం, ఆదివారం షోలో నాగార్జున వ్యాఖ్యలతో హరీష్ ఇమేజ్ దెబ్బతిందని, దాంతో ఆయన సింపతీ గేమ్ ఆడుతున్నట్టుగా ఇతర కంటెస్టెంట్లు అభిప్రాయపడ్డారు. మొత్తానికి రెండో వారం మొదటి ఎపిసోడ్ ఫుడ్ చర్చలు, హరీష్ భావోద్వేగాలు, ఇమ్మాన్యుయెల్ కామెడీ, నామినేషన్లలో ఘర్షణలతో ఆసక్తికరంగా సాగింది.

# కిష్కింధపురి'పై చిరంజీవి ప్రశంసలు



యువ కథానాయకుడు బెల్లంకొండ శ్రీనివాస్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం 'కిష్కింధపురి' ఈ సినిమాకు కౌశిక్ పెగల్లపాటి దర్శకత్వం వహించగా.. ఈ చిత్రంలో అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటించింది. హారర్ థ్రిల్లర్‌గా వచ్చిన ఈ చిత్రం సెప్టెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకుంది. అయితే తాజాగా ఈ సినిమాను చూసిన అగ్ర కథానాయకుడు మెగాస్టార్ చిరంజీవి సినిమాపై ప్రశంసలు కురిపించాడు.మన శంకర వరప్రసాద్ గారు చిత్ర నిర్మాత సాహు గారపాటి నిర్మాణంలో వచ్చిన మరో చిత్రం కిష్కింధపురి. ఈ సినిమా ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమా చూసిన నాకు చిత్రయూనిట్ అంతా కలిసి మంచి ప్రయత్నం చేశారు అనిపించింది. ఈ చిత్రం ఇంతటి విజయం సాధించినందుకు చిత్రబృందానికి నా శుభాకాంక్షలు. సాధారణంగా హారర్ సినిమాలంటే భయంని ఎలివెట్ బాగుంది. శారీకర వైకల్యం కంటే మానసిక వైకల్యం చాలా ప్రమాదకరమని మేకర్స్ చక్కని సందేశం ఇచ్చారు.

**Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794**